


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 43, పేజీలు - 08

గురువారం, జులై 17, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

# తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కరానికి కొత్త ఫార్ములా



## నిపుణుల కమిటీ వేయాలని అపెక్స్ కౌన్సిల్ భేటీలో నిర్ణయం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి నిపుణులతో ఓ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో చర్చలు జరిగాయి. దాదాపుగా గంటన్నర పాటు జరిగిన సమావేశంలో ఇరు రాష్ట్రాలు కొన్ని అంశాలను ప్రస్తావించాయి. ఈ క్రమంలో జల వివాదాల పరిష్కారానికి నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. నిపుణుల కమిటీ ఇచ్చే నివేదికను బట్టి నిర్ణయం తీసుకుంటారని మంత్రి నిమ్మల తెలిపారు.

### సమావేశంలో తీసుకున్న ఐదు కీలక నిర్ణయాలు

ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలకు సంబంధించి టెలిమెట్రీ యంత్రాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనకు ఆంధ్రప్రదేశ్ అంగీకారం గోదావరి నది యాజమాన్య బోర్డు తెలంగాణలో, కృష్ణ నది యాజమాన్య బోర్డు ఆంధ్రప్రదేశ్ కు అంగీకారం శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులకు ఆంధ్రప్రదేశ్ అంగీకారం ఇరు రాష్ట్రాల్లో గోదావరి, కృష్ణా నదులపై ఉన్న ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ సమస్యల పరిష్కారానికి అధికారులు, సాంకేతిక నిపుణులతో కమిటీ నియామకం, వారం రోజుల్లో కమిటీ నియామకం. ఇరు రాష్ట్రాల మధ్య చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగాయి, అన్ని సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని నిర్ణయం.

### ఈ సమావేశంలో తెలంగాణ మొత్తం 13 అంశాలను ఎజెండాలో ప్రతిపాదించింది

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డిండి ఎత్తిపోతల పథకానికి అనుమతులు ఇవ్వాలి. శ్రీశైలం నుంచి వేరే బేసిన్ కి ఆంధ్రప్రదేశ్ నీటి తరలింపు పనులను వెంటనే ఆపేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రారంభించిన ప్రాజెక్టులకు సహకరించేలా కృష్ణ ట్రిబ్యునల్ లో మద్దతుగా వాదించేలా ఏపీని ఒప్పించాలి. కృష్ణానది జలాలను వేరే బేసిన్ కు తరలించకుండా కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు చర్యలు తీసుకునేలా ఆదేశించాలి. కృష్ణా జలాలను అక్రమంగా తరలింపును అడ్డుకునేందుకు టెలిమెట్రీలను ఏర్పాటు చేసేందుకు ఏపీ ఒప్పుకోవాలి. తుంగభద్ర బోర్డు నీటి తరలింపు పై చర్చించాలి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకంపై ఎన్జీటీ ఉత్తర్వులను అమలు చేసే విధంగా కేంద్ర జలశక్తి శాఖ చర్యలు తీసుకోవాలి. ఆ మేరకు పునరుద్ధరణ జరపాలి, ఈ పథకంపై చట్టపరంగానే ముందుకు వెళ్లాలి. శ్రీశైలం కుడి కాలువ ద్వారా ఎక్కువ నీటి తరలింపు ను నియంత్రించాలి. శ్రీశైలం ప్రాజెక్టులో కొత్త ప్రాజెక్టులు హంద్రీనీవా, వెలిగొండ, గురు రాఘవేంద్ర నిర్మాణాలను నియంత్రించాలి. శ్రీశైలం డ్యాం సేఫ్టీ కి తగిన చర్యలు తీసుకోవాలి. శ్రీశైలం నుంచి నీటి తరలింపు ద్వారా విద్యుత్ ఉత్పత్తికి తీవ్ర విఘాతం కలుగుతుంది దీనిని అడ్డుకోవాలి. పోలవరం ప్రాజెక్టు తరహాలోనే ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలి. ఇచ్చంపల్లి నుంచి కావేరి కి గోదావరి జలాల తరలింపుకు మేము సిద్ధం. అందులో 200 టీఎంసీల నీటిని వాడుకునేందుకు అనుమతులు ఇవ్వాలి. సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలి. ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టుకు ఏఐబిపి కింద నిధులు ఇవ్వాలి. మహారాష్ట్ర ప్రభుత్వంతో కేంద్ర ప్రభుత్వమే చర్చలు జరిపి తుమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి సహకరించాలి.ఏపీ ప్రభుత్వం బనకచర్ల అంశం ఒక్కటే చర్చిస్తే సరిపోతుందని ప్రతిపాదించింది. అయితే రెండు రాష్ట్రాలు ప్రతిపాదించిన అంశాలపై లోతుగా చర్చించలేదు. నిపుణుల కమిటీని నియమించాలని నిర్ణయించారు. అలాగే కృష్ణా యాజమాన్య నదీ బోర్డు ఏపీలో.. జీఆర్ఎంబీ తెలంగాణలో ఉండేలా నిర్ణయం తీసుకున్నారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాలని అనుకున్నారు. నిపుణుల కమిటీని సోమవారంలోపు ఏర్పాటు చేయనున్నారు.

బానకచర్ల విషయం

# చర్చకు రాలేదు

## - భేటీ అనంతరం మీడియాతో రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కేంద్ర జలశక్తి శాఖ మంత్రి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన సమావేశం అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో బనకచర్ల అంశంపై చర్చ జరగలేదని ఆయన స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల విషయంలో నెలకొన్న సమస్యలపై చర్చించేందుకు అధికారులు, ఇంజినీర్లతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి గోదావరి–బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తామనే ప్రతిపాదన ఈ సమావేశంలో రాలేదని ఆయన తేల్చి చెప్పారు. అలాంటి ప్రతిపాదనే రానప్పుడు దానిని ఆపాలనే చర్చ కూడా ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. ఇది అపెక్స్ కమిటీ సమావేశం కాదని కూడా ఆయన స్పష్టం చేశారు. గతంలో కేసీఆర్ తెలంగాణ హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేశారని రేవంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే ఈ సమావేశం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కేంద్రం ఎవరి పక్షానా మాట్లాడలేదని, కేవలం సమన్వయకర్త పాత్ర మాత్రమే పోషించిందని ఆయన పేర్కొన్నారు.



## పాకిస్థాన్‌లో భారీ వర్షాలు

2లో..



"బ్లడ్ మనీ"కి అంగీకరించం..

## శిక్ష పడాల్సిందే

2లో..



## ఇది వాయనాడ్ గర్వించే విషయం

2లో..

# 3 కీలక నిర్ణయాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం

- పీఎం ధన్ ధాన్య కృషి యోజనకు మంత్రివర్గం ఆమోదం
- శుభాంశు శుక్లాను అభినందిస్తూ తీర్మానం
- మంత్రివర్గ సమావేశ వివరాలను వెల్లడించిన అశ్వినీ వైష్ణవ్

2లో..



# స్థానిక ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధం

## - ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు ఖరారు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం జిల్లా పరిషత్ స్థానాలు మండల పరిషత్ స్థానాలను ఖరారు చేసి అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. జడ్పీటీసీ స్థానాలు మొక్కం 566 ఉన్నాయి. ఎంపీటీసీ స్థానాలు 5,773గా ఖరారు చేశారు. తెలంగాణ ప్రభుత్వం, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో, స్థానిక సంస్థల ఎన్నికల కోసం జడ్పీటీసీ మరియు ఎంపీటీసీ స్థానాల సంఖ్యను ఫైనల్ చేసింది. 71 గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలలో విలీనం కావడంతో ఎంపీటీసీ స్థానాల సంఖ్య 5,817 నుండి 5,773కు తగ్గింది. ఈ మార్పు ఇటీవల ఇంద్రేశం, జిన్నారం వంటి కొత్త మున్సిపాలిటీల ఏర్పాటు కారణంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ అందించాలని




# నిర్మలమ్మతో చంద్రబాబు భేటీ

## - అమరావతిపై కీలక ప్రతిపాదన

- ఏపీ ఆర్థిక పరిస్థితిపై నిర్మలా సీతారామన్ తో చర్చ
- కేంద్రం నుంచి అదనపు నిధుల కోసం విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన నిర్మలా



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని నిర్మాణం కోసం వేగంగా అడుగులు పడుతున్నాయి. స్వయంగా ప్రధాని మోడీ వచ్చి అమరావతి పనుల్ని పునఃప్రారంభించారు. ఈ నేపథ్యంలో కేంద్రం కూడా గతంలో హామీ ఇచ్చిన విధంగా

2లో..

# దొరికితే 25 ఏళ్ల వరకు

## - ఇక నుంచి పగలు కూడా టెస్టులు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్) వల్ల భారీ ప్రమాదాలు, తీవ్ర అనర్థాలు జరుగుతాయి. ఇది నడిపే వ్యక్తి ప్రాణాలకే కాదు, రోడ్డుపై ఉన్న అమాయకుల ప్రాణాలకు కూడా పెద్ద ముప్పు. మద్యం మత్తులో వాహనం నడపడం వల్ల సరైన నిర్ణయాలు తీసుకోలేరు,

2లో..

# 25 వేల మంది ప్రజాప్రతినిధులు అయ్యే వరకు మా పోరాటం ఆగదు

- బీసీ రిజర్వేషన్లను సబ్ కేటగరైజేషన్ చేయాలని కవిత డిమాండ్
- రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు ఫలాలు దక్కాలన్న కవిత
- బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలన్న కవిత



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** 25 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యేంత వరకు తమ పోరాటం ఆగదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఆ 25 వేల పదవుల్లో సగం మహిళలకు కేటాయించే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. బంజారాహిల్స్‌లోని తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72 కులాల ప్రతినిధులతో కవిత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం

2లో..

# నేటి యుద్ధాన్ని రేపటి సాంకేతికతతో గెలవాలి

## ఆపరేషన్ సిందూర్‌పై సీడీఎస్ చౌహాన్ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత్ తన రక్షణ సామర్థ్యాలను తక్షణమే మెరుగు పరుచుకోవాల్సిన అవసరం ఉందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ తెలిపారు. రేపటి టెక్నాలజీని వాడుకుని.. నేడు యుద్ధ రంగంలో పోరాడాల్సిన పరిస్థితులు ఉంటాయని,

2లో..

# కాళేశ్వరం ఇంజినీర్ల అవినీతి కేసులపై ఈడీ నజర్

## - మనీలాండరింగ్ కేసులు పెట్టే చాన్స్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాళేశ్వరం అవినీతి ఇంజనీర్ల వ్యవహారంలో ఈడీ రంగంలోకి దిగడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రభుత్వ ధనాన్ని సొంత కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించడం, విదేశాల్లో పెళ్లిళ్లు నిర్వహించడంపై ఇప్పటికే వివరాలు సేకరించింది. మాజీ ఈఎన్సీ మురళీధర్ రావు కొడుకు అభిషేక్ రావు కంపెనీల్లో పెట్టుబడులు పెద్ద ఎత్తున వచ్చాయి. ఈ పెట్టుబడులపై ఈడీ విచారణ

2లో..

# అప్పుడు నేను చెప్పినా మా వాళ్లు వినరు

## - జగన్ ఘాటు వార్నింగ్

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం వైసీపీ కార్యకర్తల్ని టార్గెట్ చేస్తూ తప్పుడు కేసులు పెడుతోందని ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆరోపించారు. తమకు నచ్చిన వాళ్లతో వైసీపీ కార్యకర్తలపై తప్పుడు ఫిర్యాదులు చేయించి కేసులు పెడుతున్నారని, రాష్ట్రవ్యాప్తంగా ఇదే ధోరణి కొనసాగిస్తున్నారని జగన్ మండిపడ్డారు. తన పర్యటనల్లో ప్రభుత్వం పెడుతున్న కేసులు, తమ పార్టీ నేతలపై నమోదు చేస్తున్న కేసులపై జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో మోడీ, అమిత్ షాలపైనా మాజీ బీజేపీ కార్యకర్తలతో ఫిర్యాదులు చేయించి వాటి ఆధారంగా కేసులు పెట్టేలా ఉన్నారని జగన్ హెచ్చరికలు చేశారు. అమాయకులపై తప్పుడు కేసులు పెట్టి ఇరికిస్తున్నారని,

2లో..





# 48వ ఢిల్లీ పర్యటన గుట్టు రట్టయింది

## - రేవంత్ రెడ్డి-చంద్రబాబు భేటీపై కేటీఆర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. “ముసుగు వీడింది, నిజం తేటతెల్లమయింది.. 48వ ఢిల్లీ పర్యటన గుట్టు రట్టయింది” అంటూ ‘ఎక్స్’ వేదికగా ట్వీట్ చేశారు. “తెలంగాణ వ్యతిరేకిని ముఖ్యమంత్రిగా గెలిపించినందుకు నిధులు రాహుల్ గాంధీకి, నీళ్లు చంద్రబాబుకి బూడిద తెలంగాణ ప్రజలకి!” అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇరు రాష్ట్రాల

2లో..

# పాకిస్థాన్‌లో భారీ వర్షాలు

ఇస్లామాబాద్ (ప్రశ్న న్యూస్) జూన్ 26 నుంచి పాకిస్థాన్ అంతటా కురుస్తున్న కుండపోత వర్షాలు, ఆకస్మిక వరదల కారణంగా సుమారు 116 మంది మృతిచెందారని, 253 మంది వరకు గాయపడ్డారని ఆ దేశ జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్డీఎంఏ) తెలిపింది. ఎన్‌డీఎంఏ తాజా నివేదిక ప్రకారం, వర్ష సంబంధిత సంఘటనల కారణంగా గత 24 గంటల్లో మరో ఐదుగురు మరణించారు, 41 మంది గాయపడ్డారు. తూర్పు పంజాబ్ ప్రావిన్స్ లో అత్యధికంగా 44 మంది చనిపోయారు. ఆ తరువాత వాయువ్య ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ లో 37, దక్షిణ సింధ్ ప్రావిన్స్ లో 18, నైరుతి బలూచిస్థాన్ ప్రావిన్స్ లో 16 మంది మృతిచెందారు.కాగా, రాజధాని ఇస్లామాబాద్ ప్రాంతంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని ఎన్‌డీఎంఏ వెల్లడించింది. రేపటి (గురువారం) వరకు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున పంజాబ్, ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్సులలో ఆకస్మిక వరదలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తూ ఏజెన్సీ వాతావరణ హెచ్చరిక జారీ చేసిందని జిన్హువా వార్తా సంస్థ తెలిపింది. ఇక, పాకిస్థాన్‌లో వర్షాకాలం జూన్ నుంచి సెప్టెంబర్ వరకు ఉంటుంది. ప్రతి యేటా భారీ వర్షాల కారణంగా వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి ప్రకృతి విపత్తు చర్యల కారణంగా భారీగానే ప్రాణనష్టం సంభవిస్తోంది.

# "బ్లడ్ మనీ"కి అంగీకరించం.. శిక్ష పడాల్సిందే

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) 2017లో కేరళ నర్సు నిమిష ప్రియ చేతిలో హత్యకు గురైన యజమాని తలాల్ అబ్దో మెహదీ సోదరుడు అబ్దేల్‌ఫట్టా మెహదీ, ఈ నేరానికి క్షమాపణ ఉండదని నొక్కి చెప్పారు. నిమిష ప్రియను ఉరితీయాలని ఆయన అన్నారు. దోషిగా తేలిన నిమిషను భారతీయ మీడియా బాధితురాలిగా చిత్రీకరించడం పట్ల తన కుటుంబం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు అబ్దేల్‌ఫట్టా పేర్కొన్నారు. కాగా, నిమిష ప్రియకు బుధవారం ఉరిశిక్ష అమలు చేయాల్సి ఉంది. కానీ బహుముఖ చర్చల కారణంగా ఆమె ఉరిశిక్షను నిలిపివేశారు. సౌదీ అరేబియాలోని ఏజెన్సీలతో పాటు భారత ప్రభుత్వం పూర్తి మద్దతు, యెమెన్‌లోని షూరా కౌన్సిల్‌లోని ఒక స్నేహితుడిని మధ్యవర్తిత్వం కోసం సంప్రదించిన గ్రాండ్ ముఫ్తీ అబూబకర్ ముస్లియార్ మతపరమైన జోక్యం ఫలితంగా తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఉరిశిక్షను వాయిదా వేయాలనే నిర్ణయం తీసుకున్నారు. ఇదిలా ఉంటే నిమిష ప్రియను క్షమించగలిగేది మృతుడి కుటుంబమే. అయితే, ఆయన కుటుంబంలో అభిప్రాయ భేదాలు తలెత్తడంతో అధికారులతో పాటు, చర్చలలో పాల్గొన్న మతపరమైన వ్యక్తులు ఈ సమస్యను పరిష్కరించడానికి తమ శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. అటు, కేరళ బిలియనీర్ ఎంఏ యూసుఫ్ అలీ కూడా ఈ విషయంలో అవసరమైన ఆర్థిక సహాయం అందించడానికి తన సంసిద్ధతను వ్యక్తం చేశారు.

# ఇది వాయనాడ్ గర్వించే విషయం

వాయనాడ్ (ప్రశ్న న్యూస్) వాయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకా గాంధీ, కేరళలోని వాయనాడ్ జిల్లాకు చెందిన జిఐ–ట్యాగ్ రోబస్టా కాఫీకి కేంద్ర ప్రభుత్వ 'ఒక జిల్లా – ఒక ఉత్పత్తి' (వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్–ఓడీఓపీ) కార్యక్రమంలో వ్యవసాయ విభాగంలో గుర్తింపు లభించినట్లు ఎక్స్‌లో ప్రకటించారు. కేరళలో ఈ గౌరవం పొందిన మొదటి ఉత్పత్తిగా వాయనాడ్ కాఫీ నిలిచిందని తెలిపారు. ఈ గుర్తింపు వయనాడు రైతుల కష్టానికి, నాణ్యమైన కాఫీ ఉత్పత్తికి నిదర్శనమని ఆమె వివరించారు. ఇది వాయనాడ్ గర్వించే విషయని సంతోషం వ్యక్తం చేశారు. ఓడీఓపీ కార్యక్రమం ప్రతి జిల్లా నుంచి ఒక ప్రత్యేక ఉత్పత్తిని గుర్తించి, బ్రాండ్‌గా ప్రమోట్ చేస్తూ స్థానిక ఆర్థిక వృద్ధిని లక్ష్యంగా చేస్తుంది. వాయనాడ్ కాఫీ, తన ప్రత్యేక రుచి, నాణ్యతతో జిఐ ట్యాగ్‌ను కలిగి ఉంది. ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితులు, సాంప్రదాయ సాగు పద్ధతులు దీని విజయానికి కారణం. నెదర్లాండ్స్‌కు ఎగుమతి చేసిన శాంపిల్స్ 88, 86 కప్ స్కోర్లతో స్పెషాలిటీ కాఫీగా గుర్తింపు పొందాయి.కేరళ ప్రభుత్వ 'క్లైమేట్ స్మార్ట్ కాఫీ ప్రాజెక్ట్' దీనికి తోడ్పాటునిచ్చింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 'వాయనాడన్ రోబస్టా' బ్రాండ్‌ను అంతర్జాతీయ మార్కెట్‌లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతున్నాయి. చిన్న రైతులకు శిక్షణ, నాణ్యత మెరుగుదలపై అవగాహన కల్పిస్తోంది. వాయనాడ్ లో 80 శాతం చిన్న–స్థాయి రైతులు ఈ ప్రాజెక్ట్ ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఈ ఓడీఓపీ గుర్తింపు వాయనాడ్ రైతులకు, ఆర్థిక వ్యవస్థకు ఒక మైలురాయి. 'వాయనాడ్ కాఫీ పార్క్' ప్రాజెక్ట్ చిన్న, గిరిజన, మహిళా రైతులకు మరిన్ని అవకాశాలను సృష్టిస్తోంది. ఈ విజయం వాయనాడ్ కాఫీని గ్లోబల్ స్పెషాలిటీ మార్కెట్‌లో స్థాపించడంతో పాటు, పర్యావరణ స్థిరత్వాన్ని, జీవవైవిధ్య సంరక్షణను ప్రోత్సహిస్తుంది.

# 48వ ఢిల్లీ పర్యటన గుట్టు రట్టయింది

సమావేశంలో బనకచర్ల గురించి చర్చకు రాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుకాయించారని ఆరోపించారు. గురుదక్షిణగా గోదావరి జలాలను అప్పజెప్పటం కోసమే రేవంత్ రెడ్డి గద్దెనెక్కారా? అని నిలదీశారు. జై తెలంగాణ అనడానికి ఉన్న సిగ్గు, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల హక్కులను చంద్రబాబుకి ధారపోయడానికి మాత్రం లేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు."కోవర్టులు ఎవరో, తెలంగాణ కోసం కొట్లాడిన వారు ఎవరో ఈరోజుతో తేలిపోయింది. నీ గురువుపై విశ్వాసం చూపించడానికి తెలంగాణ విధ్వంసం కావలసిందేనా.? ఇంకెందుకు రెండు రాష్ట్రాలు, ఇద్దరు ముఖ్యమంత్రులు.? నిన్ను ఎన్నుకున్న పాపానికి సరిహద్దులు చెరిపేయి. అప్పుడు తెలంగాణా మీద నీ అక్కసు చల్లారుతుందేమో! జై తెలంగాణా అనాల్సిన బాధ నీకు తప్పుతుందేమో!" అని రాసుకొచ్చారు. ఒక్క మాట గుర్తు పెట్టుకో ఒక్క బొట్టు నీరు అక్రమంగా అప్పజెప్పినా, మరో పోరాటం చూస్తావని హెచ్చరించారు. "ప్రాంతేతరుడు మోసం చేస్తే తరిమి, తరిమి కొడతాం! ప్రాంతం వాడు మోసం చేస్తే ఇక్కడే పాతి పెడతాం! తెలంగాణను పీక్కుతింటున్న రాబందుల పని తప్పక పడతాం!" అని హెచ్చరించారు.

# కాళేశ్వరం ఇంజినీర్ల అవినీతి కేసులపై ఈడీ నజర్

నిరవహించనుంది. కాళేశ్వరం ఈఇ నూనె శ్రీధర్ కొడుకు పెళ్లి థాయ్ ల్యాండ్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్ జరిగింది. ఇందు కోసం పెద్ద ఎత్తున ఖర్చు పెట్టారు. ఆ ఖర్చులపై విచారణ చేపట్టనుంది. అలాగే మొదటిసారి కాళేశ్వరం వ్యవహారంలో ఇంజనీర్ల అవినీతితో పాటు నగదు లావాదేవీలపైనా విచారణ జరిపే అవకాశం ఉంది. నూనె శ్రీధర్, మురళీధర్ రావు, హరిరామ్ నాయక్ కు సంబంధించిన అవినీతి కేసు వివరాలు తమకు ఇవ్వాలని ఏసీబీని ఈడీ కోరింది. కాళేశ్వరం పనుల్ని చూసుకున్న ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధర్ రావుపై ఏసీబీ గురి పెట్టింది. ఆయనకు సంబంధించిన పన్నెండు చోట్ల సోదాలు నిర్వహించి భారీగా ఆస్తులు గుర్తించింది. కొండాపూర్‌లో ఒక విల్లా, బంజారాహిల్స్‌లో ఒక ఫ్లాట్, యూసుఫ్‌గూడలో ఒక ఫ్లాట్, బేగంపేటలో ఒక ఫ్లాట్, కోకాపేటలో ఖరీదైన ప్లాట్ ఉన్నాయి. మరో చోట పదకొండు ఎకరాలు ఉన్నాయి. ఇంకా బయటపడాల్సిన ఆస్తులు ఉన్నాయని చెబుతున్నారు. మురళీధర్ రావును ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. రిమాండ్ కు పంపించారు.ఈ ఏడాది ఏప్రిల్ లో మరో మాజీ ఇంజనీర్ ఇన్ చీఫ్ భూక్యా హరిరాం ఇంటితో సహా 14 ప్రాంతాలలో సోదాలు నిర్వహించింది. ఆయన వద్ద కూడా తక్కువ దొరకలేదు. షేక్‌పేట్ కొండాపూర్‌లో రెండు లగ్జరీ విల్లాలు, శ్రీనగర్ కాలనీ, మాదాపూర్, నార్సింగిలో మూడు ఫ్లాట్లు, అమరావతిలో వాణిజ్య స్థలం, సిద్దిపేట్ జిల్లా మర్కూక్ మండలంలో 28 ఎకరాల వ్యవసాయ భూమి, పటాన్‌చెరులో 20 గుంటల భూమి, శ్రీనగర్ కాలనీలో రెండిళ్లు, బొమ్మలరామరం మండలంలో 6 ఎకరాల మామిడి తోటతో కూడిన ఫామ్‌హౌస్, కొత్తగూడెంలో నిర్మాణంలో ఉన్న భవనం ఇంకా పలు రకాల ఆస్తులు, బంగారాన్ని పట్టుకున్నారు. హరిరామ్‌ను ఏసీబీ అరెస్టు చేసి జైలుకు పంపారు. జూన్ లో కాళేశ్వరం నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఇంజినీర్ నూనె శ్రీధర్ ఇంటిపైనా దాడులు చేశారు. నూనె శ్రీధర్ ఇంటితో సహా 14 ప్రాంతాలలో ఏసీబీ సోదాలు నిర్వహించింది. ఈ సోదాలలో రూ. 60 కోట్ల ఆస్తులు గుర్తించారు. ఇది ప్రభుత్వ రేటు బహిరంగ మార్కెట్ లో ఐదు వందల కోట్లకుపైగా విలువ ఉంటుందని అంచనా వేస్తున్నారు. అవినీతిపై ఏసీబీ అధికారులు కేసులు నమోదు చేస్తారు. అయితే ఆ డబ్బుల్ని అనధికారికంగా చట్ట విరుద్ధంగా చెలామణి చేయడంపై ఈడీ దృష్టి పెడుతుంది. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగులు బ్లాక్ మనీని వైట్ చేయడం కోసం కంపెనీలు పెట్టినట్లుగా గుర్తించడంతో ఈడీ రంగంలోకి దిగుతోంది.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ

**గన్నవరం** ఉంగుటూరు మండలం లోని ముక్కపాడు లంకపల్లి ఓంద్రంపాడు గ్రామాలలో సీఎం చంద్రబాబు నాయుడు తలపెట్టిన సుపరిపాలంలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వ పథకాల గురించి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మీడియాతో మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం పనితీరు ఎలా ఉందని ప్రజలను అడిగి తెలుసుకున్నాను. ప్రభుత్వం చేసిన పనులను, ఎమ్మెల్యే గా నేను చేసే పనులను కరపత్ర రూపంలో ప్రజలకు అందించి వివరించాను. రాబోయే కాలంలో పరిశ్రమలు తీసుకువచ్చి గన్నవరం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాను. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానంలో భాగంగా 15వేల మందిని నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన ధ్యేయంగా పనిచేస్తున్నాను. 2019లో స్వల్ప మెజారిటీతో ఓడిపోయాను, దానికి 125 రేట్లు ఎక్కువ మెజారిటీతో నన్ను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు. ఎమ్మెల్యే అవ్వాలని నా చిన్ననాటి కోరికను తీర్చిన గన్నవరం ప్రజల కోరికలను తీరుస్తాను, మీకోసం అహర్నిశలు పనిచేస్తాను. నిరంతరం ప్రజల్లోనే ఉంటూ ప్రజల్లోనే తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నానని అన్నారు.

# నేటి యుద్ధాన్ని రేపటి సాంకేతికతతో గెలవాలి

అలా చేసినప్పుడే మనం గెలవగలుగుతామన్నారు. ఇలాంటి సమయాల్లో నిన్నటి ఆయుధాలతో ఈరోజు యుద్ధం చేస్తే ఓడిపోతామని వివరించారు. బుధవారం రోజు ఢిల్లీలో జరిగిన ఓ వర్క్ షాప్‌లో పాల్గొన్న ఆయన ఆపరేషన్ సింధూర్ గురించి మాట్లాడుతూ ఈ కామెంట్లు చేశారు. ముఖ్యంగా పాక్ చేసిన డ్రోన్, లోటరింగ్ మ్యునిషన్ల ముప్పును నాలుగు రోజుల్లోనే ఎలా సమర్థవంతంగా తిప్పి కొట్టారో వెల్లడించారు. ఏప్రిల్ 22వ తేదీన జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి గురించి అందరికీ తెలిసిందే. దీనికి ప్రతిస్పందనగా భారత్.. ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలపై దాడులు చేసింది. ఇందుకు పాక్ కూడా ప్రతిదాడి చేయగా ఎలాంటి నష్టమూ వాటిల్లకుండా భారత్ వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టింది. అయితే నాలుగే నాలుగు రోజుల్లో పాకిస్థాన్ ప్రయోగించిన డ్రోన్‌లను భారత్ ఎలా సమర్థవంతంగా తటస్థీకరించగలిగిందో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ వెల్లడించారు.ముఖ్యంగా ఓ వర్క్ షాప్?లో పాల్గొన్న ఆయన ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడుతూ పాక్ ప్రయోగించిన డ్రోన్లు, ఆయుధాలను సమర్థవంతంగా నిర్వీర్యం చేశామని, వాటి వల్ల భారత సైన్యం, పౌరులకు చెందిన మౌలిక సదుపాయాలకు ఎలాంటి నష్టం కల్గలేదని చెప్పారు. పాక్ డ్రోన్లను ధ్వంసం చేసేందుకు ప్రయోగించిన కొన్ని డ్రోన్‌లు దాదాపు చెక్కుచెదరకుండా తిరిగి లభించాయని ఆయన పేర్కొన్నారు. ఇది భారతదేశ రక్షణ సామర్థ్యానికి, వ్యూహాత్మక సంసిద్ధతకు నిదర్శనం అని వెల్లడించారు. అలాగే కీలకమైన సాంకేతికత కోసం విదేశాలపై ఆధార పడడాన్ని తగ్గించుకోవాలని కూడా చెప్పుకొచ్చారు. టెక్నాలజీపై ఆధారపడడం వల్ల మన సంసిద్ధత దెబ్బ తింటుందని స్వదేశీ సాంకేతితను వేగంగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఆపరేషన్ సిందూర్ తర్వాత ఆత్మ నిర్భర్ భారత్ గురంచి చౌహాన్ మాట్లాడుతూ పాకిస్థాన్ సొంత రక్షణ వ్యవస్థలు బలంగా లేకపోవడంతో చైనాపై ఆధార పడిందన్నారు. భారత్ ఆకాశ్ వంటి స్వదేశీ వ్యవస్థలనే ఉపయోగించిందని స్పేస్, శాటిలైట్ ఇంటెలిజెన్స్ అందరికీ అందుబాటులో ఉందన్నారు. తాము తమ సొంత శాటిలైట్ వనరులతో సమర్థవంతంగా ఉగ్రశిబిరాలపై దాడులు చేశామన్నారు. ఈ సమయంలో దాయాది దేశం చైనా, ఇతర దేశాల శాటిలైట్ చిత్రాలపై ఆధార పడిందని గుర్తు చేశారు. అలాగే భారత్ ఎప్పుడూ దీర్ఘకాల యుద్ధాలను కోరుకోదని చెబుతూనే దాని వల్ల దేశాభివృద్ధి మందగిస్తుందని చెప్పారు. అంతేకాకుండా రక్షణ రంగంలో ఆటోమేషన్ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

# నిర్మలమ్మతో చంద్రబాబు భేటీ

వివిధ అంతర్జాతీయ బ్యాంకుల నుంచి అమరావతికి రూ.15వేల కోట్ల నిధులు ఇప్పించేందుకు ప్రయత్నిస్తోంది. అయితే ఈ నిధుల్ని తిరిగి చెల్లించే అప్పుగా ఇస్తే ఆ భారం రాష్ట్రంపై పడటం ఖాయం. ఈ నేపథ్యంలో ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. అమరావతి నిర్మాణానికి అందిస్తున్న సాయంపై ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. అదే సమయంలో నిర్మలమ్మ ముందు కీలక ప్రతిపాదన పెట్టారు. అమరావతి పూర్తి కావాలంటే మొత్తం రూ.79,280 కోట్ల నిధులు అవసరమని, ప్రస్తుతం రూ.44,351 కోట్ల విలువైన పనులు ప్రారంభించామని సీఎం తెలిపారు. అలాగే వీటికి సంబంధించి ఇప్పటికే రూ.26,000 కోట్ల నిధులు సమీకరించినట్టు కూడా నిర్మలా సీతారామన్ కు చంద్రబాబు తెలిపారు. అమరావతి నిర్మాణానికి ఇంకా నిధుల అవసరం ఉందని ఆమెకు వెల్లడించారు. ఇలాంటి సమయంలో అమరావతికి రెండో విడతగా ఇచ్చే నిధులను గ్రాంటు రూపంలో ఇవ్వాలని నిర్మలమ్మను కోరారు. దీనిపై కేంద్ర ఆర్థికమంత్రి సానుకూలంగానే స్పందించినట్లు తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రాల మూలధన పెట్టుబడులకు ఆర్థిక సాయం అందించేందుకు ఉద్దేశించి సాస్కి పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరానికి ఏపీకి అదనంగా రూ.10,000 కోట్లు కేటాయించాలని కూడా నిర్మలమ్మను సీఎం కోరారు. అలాగే రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ఆర్థిక సహాయం కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. 16వ ఆర్థిక సంఘానికి రెవెన్యూ లోటును భర్తీ చేయాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం ఇచ్చిన వినతిని అంగీకరించాలని కూడా కోరారు. విభజన వల్ల రాష్ట్రం ఇప్పటికీ ఆర్థిక వనరుల లోటును ఎదుర్కొంటోందని గుర్తుచేశారు.

# 3 కీలక నిర్ణయాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం ఆయన నివాసంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో మూడు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. దేశ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ, పునరుత్పాదక ఇంధన రంగాన్ని బలోపేతం చేసే దిశగా కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ భేటీలో పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని కేబినెట్ ఆమోదించింది. ఈ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న 1.70 కోట్ల మంది అన్నదాతలకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరనుంది. కేంద్ర కేబినెట్ నిర్ణయాల గురించి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.కేంద్ర మంత్రివర్గం "ప్రధానమంత్రి ధన్–ధాన్య కృషి యోజన" ను 2025–26 నుండి ఆరు సంవత్సరాల కాలానికి ఆమోదించింది. ఈ పథకం ద్వారా 100 వ్యవసాయ జిల్లాలను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పథకం నీతి ఆయోగ్ 'ఆకాంక్ష జిల్లాల' కార్యక్రమం నుంచి ప్రేరణ పొందింది, అయితే ఇది ప్రత్యేకంగా వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై దృష్టి సారిస్తుంది.

## పథకం లక్ష్యాలు:

– వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం. – పంట వైవిధ్యాన్ని ప్రోత్సహించడం. – సుస్థిర వ్యవసాయ పద్ధతులను అనుసరించడం. – పంచాయతీ, బ్లాక్ స్థాయిలో నిల్వ సౌకర్యాలను పెంచడం. – నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరచడం.

ఈ పథకం 11 మంత్రిత్వ శాఖల పరిధిలోని 36 పథకాల సమన్వయం ద్వారా అమలు చేయబడుతుంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం కూడా ఉంటాయి. తక్కువ ఉత్పాదకత, తక్కువ పంట సైకిల్, తక్కువ రుణ పంపిణీ వంటి మూడు ప్రధాన ప్రమాణాల ఆధారంగా 100 జిల్లాలను ఎంపిక చేస్తారు. ప్రతి రాష్ట్రం నుంచి కనీసం ఒక జిల్లాను చేర్చుకుంటారు. కేంద్ర కేబినెట్ 6 సంవత్సరాల కాలానికి రూ.24,000 కోట్ల వార్షిక వ్యయంతో కూడిన ప్రధానమంత్రి ధన్–ధాన్య కృషి యోజనను ఆమోదించింది. ఈ పథకం 36 ఇప్పటికే ఉన్న పథకాలను ఏకీకృతం చేస్తుంది.

## పునరుత్పాదక ఇంధన రంగంలో భారీ పెట్టుబడులు

ఎన్‌టీపీసీ లిమిటెడ్‌కు పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడుల కోసం ప్రస్తుత పరిమితికి మించి రూ. 20,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టడానికి అనుమతి ఇచ్చింది. ఈ పెట్టుబడి ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఎన్జిఈఎల్), దాని అనుబంధ సంస్థలు, జాయింట్ వెంచర్ల ద్వారా చేయబడుతుంది. దీని లక్ష్యం 2032 నాటికి 60 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించడం. అదేవిధంగా, ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్‌కు కూడా రూ. 7,000 కోట్ల పెట్టుబడికి ప్రత్యేక మినహాయింపు లభించింది. ఈ మొత్తాన్ని అది తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ ఎన్ఎల్‌సి ఇండియా రెన్యువబుల్స్ లిమిటెడ్ ద్వారా పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులలో పెట్టుబడి పెడుతుంది. ఇది కంపెనీకి నిర్వహణ, ఆర్థిక సౌలభ్యాన్ని అందిస్తుంది. కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాల గురించి కేంద్ర సమాచారం, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ధన్–ధాన్య కృషి యోజన పంట కోత తర్వాత నిల్వ సామర్థ్యాన్ని పెంచుతుందని, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరుస్తుందని, వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుందని చెప్పారు.

# కారంపూడి మోడల్ స్కూల్ వార్డెన్‌ను విధులనుండి తొలగింపు

**పల్నాడు** కారంపూడి మోడల్ స్కూల్ వార్డెన్ శౌరీబామ్ ని విధులనుండి తొలగించారు. విద్యార్థినుల పట్ల వార్డెన్ శౌరీబాయ్ అసభ్యకరంగా ప్రవర్తించిందని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. వార్డెన్ శౌరీ భాయ్ పై జిల్లా విద్యాశాఖ అధికారులు విచారణ జరిపారు. విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. కారంపూడి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పై బదిలీ వేటు పడింది.

# చింతపల్లిలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

## 18 మంది అరెస్టు

**పల్నాడు** కారంపూడి మండలం చింతపల్లిలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి జరిపారు. పేకాట ఆడుతున్న 18 మంది అరెస్ట్,ఒక లక్ష 75 వేల నగదు,ఒక కారు,7 బైకులు,17 చరవాణీలు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దొరికితే 25 ఏళ్ల వరకు

దృష్టి మందగిస్తుంది వేగంపై అదుపు కోల్పోతారు. దీనివల్ల ప్రమాదాలు పెరిగి ప్రాణ నష్టం, తీవ్ర గాయాలు, ఆస్తుల విధ్వంసం జరుగుతాయి. ఇలాంటి అనర్థాలను అరికట్టడానికి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగానే హైదరాబాద్‌లో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు షాకిచ్చేందుకు సిద్ధమవుతున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను మరింత వేగవంతం చేసి ఎనీటైమ్, ఎనీవేర్ అన్నట్లుగా తనిఖీలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. సిటీ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయెల్ డేవిస్ ఈ విషయాన్ని వెల్లడించారు.సాధారణంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు వారాంతాల్లో రాత్రి వేళల్లో మాత్రమే జరుగుతాయని ప్రజలు భావిస్తారు. అయితే ఇకపై పగటిపూట కూడా ఆకస్మిక తనిఖీలు (సర్ప్రైజ్ డే డ్రంక్ అండ్ డ్రైవ్) నిర్వహిస్తామని సీపీ తెలిపారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుందని రాత్రుల్లో తనిఖీలు చేస్తామని కానీ ఇప్పుడు పగటిపూట కూడా ప్రమాదాలను తగ్గించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.జూన్ నెలలో నిర్వహించిన తనిఖీల్లో 35 మంది స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టపగలు మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడటం పోలీసులను ఆందోళనకు గురిచేసింది. బస్సు, వ్యాన్, ఆటో డ్రైవర్లు ఉదయం వేళల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని గుర్తించారు. ఇకనుంచి అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొన్ని ప్రాంతాల్లో పగటిపూట ట్రాఫిక్ జామ్ సమస్యలు లేకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నట్లు కూడా తెలిపారు.ట్రాఫిక్ పోలీసులు మైనర్ల డ్రైవింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. మైనర్లు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. ఇప్పటివరకు మొత్తం 4500 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసినట్లు 2800 వాహనాల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని రవాణా శాఖ అధికారులకు సమాచారం పంపినట్లు తెలిపారు. అందులో 863 వాహనాల రిజిస్ట్రేషన్లు ఇప్పటికే రద్దు అయ్యాయి. మైనర్లు డ్రైవింగ్‌లో పట్టుబడితే వారికి 25 ఏళ్ల వరకు లైసెన్స్ రాకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఎదుటి వారి ప్రాణాలకు కూడా ముప్పు ఉంటుందని అందుకే బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీపీ జోయెల్ డేవిస్ ప్రజలకు సూచించారు. నిబంధనలు పాటించి, సురక్షిత ప్రయాణానికి సహకరించాలని కోరారు.

# 25 వేల మంది ప్రజాప్రతినిధులు అయ్యే వరకు మా పోరాటం ఆగదు

రిజర్వేషన్లు కల్పిస్తే, ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని కులాల కోసం సబ్ కోటా ఉండాలని ఆమె కొత్త డిమాండ్‌ను తెరపైకి తీసుకువచ్చారు. సర్పంచ్‌లు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో, అవకాశాలు దక్కని కులాల కోసం సబ్ కోటా ఇవ్వడం కూడా అంతే ముఖ్యమని కవిత స్పష్టం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని, అది కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశమని ఆమె వెల్లడించారు. ఇదివరకే రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు కేంద్రం వద్ద పెండింగులో ఉన్నాయని ఆమె తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండింగులో ఉందని, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దానికి ఆమోద ముద్ర వేసి బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్‌పై గెజిట్ విడుదల చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసినా, ఎవరైనా కెవియట్ దాఖలు చేయకుంటే, కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డు తగిలే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రిజర్వేషన్లను పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటే, సబ్ కేటగరైజేషన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అని ఆమె అన్నారు. రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు ఫలాలు చేరాలంటే సబ్ కేటగరైజేషన్ ఒక్కటే మార్గమని ఆమె అభిప్రాయపడ్డారు.

# అప్పుడు నేను చెప్పినా మా వాళ్లు వినరు

అన్ని కేసుల్లోనూ తప్పుడు వాంగ్మూలాలే కీలకంగా ఉంటున్నాయన్నారు. దేశంలో ఎవరినైనా అరెస్టు చేయొచ్చని చంద్రబాబు చూపిస్తున్నారని, మోడీయే కాదు ఎవరికీ ఇందులో మినహాయింపు లేదన్నారు.వైసీపీ అధ్యక్షుడిపైనా అయినా, తమ పార్టీకి చెందిన గ్రామ, రాష్ట్ర స్థాయి నాయకులు, సోషల్ కార్యకర్తలపైనా ఇదే సంప్రదాయం ఫాలో అవుతున్నారని జగన్ ఆరోపించారు. ఇదే సంప్రదాయం రేపు మా ప్రభుత్వం వచ్చాక దెబ్బలు తిన్న వీళ్లు అనుసరిస్తే, ప్రతిచర్యకు దిగితే మీ పరిస్థితి ఏంటని టీడీపీని జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు వేసిన విత్తనం, తప్పుడు విత్తనం చెట్టవుతుందని గుర్తుచేశారు. తప్పుడు సంప్రదాయం మానకపోతే ఎవరి చేతుల్లోనూ వ్యవస్థ ఉండదన్నారు. చాలా అంటే చాలా తప్పు చేస్తున్నారని చంద్రబాబును విమర్శించారు. ఇవాళ దెబ్బతిన్న వాళ్లు రేపు తమ ప్రభుత్వంలో ఇదే కొనసాగిస్తే టీడీపీ, చంద్రబాబు పరిస్థితి ఏంటన్నారు. ఎల్లకాలం ఇవే రోజులు ఉండవని, ఇవాళ పైన మీరున్నారని, మరో మూడు, నాలుగేళ్లలో మీరు కిందకు వస్తారు, మేం పైకి వెళ్తామన్నారు. కానీ ఈ చెడు సంప్రదాయం రేపు విషవృక్షం అవుతుందన్నారు. తాను చెప్పినా తమ వాళ్లు రేపు వినే పరిస్థితి ఉండదన్నారు. దెబ్బ తగిలిన వాళ్లకు ఆ బాధ్య తెలుస్తుందన్నారు. చంద్రబాబు ఇప్పుడైనా మేలుకో, తప్పు తెలుసుకో, తప్పుడు సంప్రదాయం సరిదిద్దుకో అని జగన్ సూచించారు.చంద్రబాబు సూపర్ సిక్స్ లు, సెవెన్ లు, ఐదు లక్షల మంది పెన్షన్లు పీకేసినా వాటి గురించి అడక్కూడదనే ఇదంతా చేస్తున్నారన్నారు. రైతు భరోసా ఇప్పటివరకూ ఇవ్వలేదన్నారు. దాని గురించి ఎవరూ మాట్లాడకూడదు, అడక్కూడదనే ఇదంతా చేస్తున్నారన్నారు. ప్రతీ మహిళకు నెలకు 1500 చొప్పున ఏడాదికి 18 వేలు ఇస్తామన్నారని, గతేడాది ఎగ్గొట్టి, ఈ ఏడాది కూడా ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. ఏటా మూడు సిలెండర్లు అని చెప్పి గతేడాది రెండు ఎగ్గొట్టేశారన్నారు. వీటిపైనా ప్రశ్నించకూడదన్నారు. తల్లికి వందనంతో 15 వేలు ఇస్తామని రెండు వేలు ఎగ్గొట్టి వేల మందికి ఇవ్వలేదన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు 3 వేలు ఇస్తామని ఇప్పటికీ ఇవ్వలేదన్నారు.

# స్థానిక ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధం

నిర్ణయించారు. ఈ రిజర్వేషన్ సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ, మరియు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్థానాలకు వర్తిస్తుంది. బీసీ రిజర్వేషన్లను పెంచడానికి ఆర్డినెన్స్ జారీ చేయడం కోసం గవర్నర్ కు పంపారు. గవర్నర్ సంతకం కాగానే ఈ స్థానాలకు రిజర్వేషన్ ఖరారుచేస్తారు.
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీ రాజ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. గ్రామ పంచాయతీల నుండి జిల్లా పరిషత్ వరకు ఎన్నికల ప్రక్రియను అధికారులు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించింది.

చివరి సారిగా 2019లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి. 2019 ఎన్నికలలో, మొత్తం 538 జడ్పీటీసీలు , 5,817 ఎంపీటీసీల కోసం ఎన్నికలు నిర్వహించారు. ఈ సారి మున్సిపాలిటీలు పెరిగినందున కౌన్సిలర్ సీట్లు పెరుగుతాయి. భారత రాజ్యాంగంలో 73, 74వ సవరణల ద్వారా పంచాయతీ రాజ్ ఎన్నికలు జరుగుతాయి. ఈ వ్యవస్థ గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో పాలకవర్గాలను కలిగి ఉంటుంది. జిల్లా పరిషత్. మండల పరిషత్, గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రజా ప్రతినిధులు ఉంటారు. ప్రతి మండలం ఒక జడ్పీటీసీ నియోజకవర్గంగా పరిగణిస్తారు. జడ్పీటీసీ సభ్యుడు ప్రత్యక్ష ఓటింగ్ ద్వారా ఎన్నికవుతారు. జిల్లా పరిషత్‌లలో మైనారిటీల నుండి ఇద్దరు వ్యక్తులు జడ్పీటీసీలలో కో–ఆప్టెడ్ సభ్యులుగా నియమించవచ్చు. ఎంపీటీసీ సభ్యులు కూడా ప్రత్యక్ష ఓటింగ్ ద్వారా ఎన్నికవుతారు. వీరు మండల స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షిస్తారు. 2019లో జరిగిన జడ్పీటీసీ మరియు ఎంపీటీసీ ఎన్నికలలో, తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) 534 జడ్పీటీసీ స్థానాలలో 446. 5,800 ఎంపీటీసీ స్థానాలలో 3,556 స్థానాలను గెలుచుకుంది. కాంగ్రెస్ 76 జడ్పీటీసీలు, 1,377 ఎంపీటీసీ స్థానాలను గెలిచింది. బీజేపీ 8 జడ్పీటీసీ, 211 ఎంపీటీసీ స్థానాలును గెలిచింది.

# నీళ్లకోసం విద్యార్థుల ధర్నా

**సూర్యాపేట** సూర్యాపేట జిల్లా, హుజూర్ నగర్ నియోజకవర్గం పరిధిలోని మేళ్లచెరువు లో గురుకుల పాఠశాత వసతి గృహం విద్యార్థులు రోడ్డు మీద ఆకస్మిక ధర్నా చేపట్టారు.

గత రెండు రోజులుగా గురుకుల పాఠశాల, కాలేజీలో నీళ్ళు రావడం లేదని ఆందోళన చేపట్టారు. దీనివల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, టీచర్లు, అధికారులు సైతం ఏమీ చేయలేక చేతులు ఎత్తేశారని ఆరోపించారు.
దీంతో.. కోదాడ–మేళ్లచెరువు రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకుని రంగంలోకి దిగిన పోలీసులు విద్యార్థులకు సర్ది చెప్పి హైవేపై నుంచి వారిని పక్కకు తీసుకెళ్లారు. ట్రాఫిక్ జామ్ ను క్లియర్ చేశారు.

## జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ

# దహనం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

- పొంగులేటి శ్రీనన్న గురించి మరోసారి మాట్లాడితే నాలుక తెగ కోస్తాం
- స్థాయి మరచి మాట్లాడితే ఖబడ్దార్




**కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఉద్యమాన్ని అడ్డు పెట్టుకుని కోట్లు వెనకేసుకున్న జగదీష్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదని మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, కోనేరు పూర్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చికటి కార్తీక్ అన్నారు. భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద కాంగ్రెస్ పార్టీ అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతు బీఆర్ఎస్ హయాంలో అధికారాన్ని దుర్వినియోగం చేసిన జగదీశ్ రెడ్డి గతంలో రబ్బర్ చెప్పులు, డొక్కు స్కూటర్‌పై తిరిగిన వ్యక్తి అని, ఆయన లక్షల కోట్లు ఎలా సంపాదించాడో అందరికి తెలుసన్నారు. మోటార్ లు దొంగతనం చేసిన జగదీష్ రెడ్డి గత ప్రభుత్వ పాలనలో కెసిఆర్ కు మందు గ్లాసులు అందిస్తు వేల కోట్లు దోచుకున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాళ్ళు మొక్కి అవసరాలు తీర్చుకున్న జగదీష్ రెడ్డి మరోసారి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురించి కారుకూతలు కూస్తే జగదీష్ రెడ్డి నాలుక తెగ కోస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే, టెలికాం బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బోదాసు కనకరాజు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, పితాంబరం, మాజీ కౌన్సిలర్స్ తలుగు అనిల్, సుందరరాజు, పరమేష్ యాదవ్, సుజాతనగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, చుంచుపల్లి మండల మాజీ కున్సోత్ కిషన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల పాసి, పోస్ట్ ఆఫీస్ వాసు, జయప్రకాశ్, మాధవ్ రావు, బండ వెంకటేశ్వర్లు, గొల్ల శ్రీను, పైడా ప్రసాద్, చిమట నాగేశ్వరావు, లోసెట్టి నాగార్జున, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు హైమావతి, వాణి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల సత్యనారాయణ రెడ్డి, తాటి పవన్, గులాం మతిన్, రామ్మూర్తి, వాంకుడోత్ శ్రీకాంత్, సాయిప్రకాష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి ప్రధాన

# కార్యాలయంలో ఇన్వార్డ్ కష్టాలు

- మరమ్మత్తుల పేరుతో నెలల కొద్ది కాలక్షేపం
- అభివృద్ధి, మరమ్మత్తుల పేరుతో నియోజకవర్గాలలో ఇదే పరిస్థితి
- ప్రధాన కార్యాలయంలో కూడా యుద్ధ ప్రతిపాదికన పరమత్తులు చేయరా.?
- ఒకసారి కింద, మరోసారి పైన, లేదా లిఫ్ట్ పక్కన ఎప్పుడు ఎక్కడనో అర్థం కానీ పరిస్థితి
- జిహెచ్ఎంసి పరిధిలో సమస్యలు తీర్చడం దేవుడెరుగు కార్యాలయానికి వచ్చే ప్రజల ఇన్వార్డ్ కష్టాలు తీర్చండి ప్రభో






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సమస్యలు తీష్ట వేశాయి. గ్రేటర్ హైదరాబాద్ ప్రజల సమస్యలు తీర్చడం దేవుడెరుగు కనీసం ప్రధాన కార్యాలయంలో ఉన్న సమస్యలను తీరిస్తే బాగుంటుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత కొంతకాలంగా కమిషనర్ ఇన్వార్డ్ కు కష్టాలు వచ్చాయి కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న దానికి వర్షం వస్తే నీరు కారుతుందని మరమ్మత్తులు చేస్తామని గత కొంతకాలంగా ఏడవ అంతస్తులో పెట్టా అక్కడ కి వెళ్లడానికి ఫిర్యాదుదారులకు తీవ్ర కష్టాలు ఏర్పడ్డాయి లిఫ్టులు బిజీ గా మారాయి దానికి తోడు వృద్ధులు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు దానితో కొన్ని రోజులు ఒక టేబుల్ వేసి గ్రౌండ్ ఫ్లోర్ లో నిర్వహించారు. మళ్లీ దానికి తోడు మరికొన్ని రోజులు పైన ఏడవ అంతస్తు లో నిర్వహించారు. దానితో ప్రజల నుండి నిరసన రావడంతో మళ్లీ తిరిగి లిఫ్ట్ పక్కన ఒక చిన్న గదిని ఏర్పాటు చేశారు ఇలా ప్రజలకు ఫిర్యాదు చేయాలంటే ఇన్వార్డ్ కష్టాలు వచ్చి పడ్డాయి దానికి తోడు ఇన్వార్డ్ లో పనిచేసే సిబ్బంది సైతం నానా రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఫిర్యాదుదారులు ఒక్కొక్కసారి సిబ్బందిపై తమ అసహనాన్ని చూపిస్తున్నారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోనే అనేక సమస్యలను తీర్చలేని అధికారులు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న సమస్యను తీరుస్తారు అనుకోవడం ఒక భ్రమగా మారుతుందని ఫిర్యాదుదారులు మండిపడుతున్నారు. కొన్ని నెలలుగా కార్యాలయం చుట్టూ తిరిగిన ఉన్నత అధికారులు స్పందించడం లేదని అయిన ప్రధాన కార్యాలయంలో ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఉన్నత అధికారులు ఇక సర్కిల్ జోన్ లలో సమస్యలు పట్టించుకుంటారా అసలు ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయి ఎన్ని ఫిర్యాదులు పరిష్కరిస్తున్నారు అన్నదానిపై సమగ్ర రిపోర్ట్ అధికారుల వద్ద ఉందా ఫిర్యాదు చేసిన వారికి మీ సమస్య తీరింది అని తప్పుడు మెసేజీలు చేయడం ఇక్కడ పరిపాటిగా మారింది అయినా జిహెచ్ఎంసిని ప్రక్షాళన చేయడానికి ఒక్క ఉన్నత అధికారి కూడా కంకణం కట్టుకోలేదని ప్రజలు బహటంగా విమర్శిస్తున్నారు.

# గాజులరామారంలో వనమహోత్సవం

### పాల్గొన్న మేయర్ విజయలక్ష్మి, జీహెచ్ఎంపి కమిషనర్ కర్ణన్

**కుత్బుల్లాపూర్** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనీ కూకట్ పల్లి జోన్ గాజులరామారం సర్కిల్ షిరిడి హిల్స్ కాలనీ లో మొక్కలు నాటి వన మహోత్సవంను మేయర్ గద్వాల విజయలక్ష్మి కమిషనర్ ఆర్ వి కర్ణన్ తో కలిసి ప్రారంభించారు. గ్రేటర్ హైదరాబాద్ కు గతంలో గ్రీన్ సిటీ గా ప్రపంచ స్థయిలో అవార్డు పొందిన నేపథ్యంలో అదే స్ఫూర్తి లో గ్రేటర్ లో వన మహోత్సవాన్ని పెద్ద ఎత్తున చేపట్టనున్నట్టు మేయర్ పేర్కొన్నారు.?

వాతావరణ మార్పులు ఎదుర్కోవడంలో గాని నగర పచ్చదనం పెంపొందించేందుకు వన మహోత్సవం కీలక పాత్ర పోషిస్తుందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు ప్రజలు వినియోగించుకునే మొక్కల పై ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని అవసరాన్ని బట్టి నిర్దేశించిన లక్ష్యం కంటే ఎక్కువ మొక్కలు పెంచాలనే సంకల్పం తో ముందుకి పోతున్నట్లు కమిషనర్ ఆర్ వి కర్ణన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, ఏ సి యు బీడీ సుభద్ర, డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మహత్యయత్నంతో చికిత్స పొందుతున్న లక్ష్మిదేవిపల్లి తాజా మాజీ సర్పంచ్ భర్త ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లక్ష్మిదేవి పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ తాళ్ళ విజయలక్ష్మి భర్త రవి గ్రామ అభివృద్ధి కొరకు చేసిన అప్పులు తీర్చలేక చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో తీవ్ర మనస్థాపంతో ఆత్మహత్య యత్నం చేసుకోని హాస్పిటల్ లో వైద్య చికిత్స పొందుతుండగా బుధవారం చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే డా మేడిపల్లి సత్యం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆరెస్ ప్రభుత్వ హయంలో గ్రామభివృద్ధి కోసం అప్పులు తెచ్చి పనులు చేయించారని అన్నారు.ఆనాటి బిఆరెస్ ప్రభుత్వం వారికి సకాలం లో బిల్లులు చెల్లించక పోవడం వల్ల అప్పులు తెచ్చి పనులు చేసిన సర్పంచులు ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు ఈ నేపథ్యం లో చేసిన పనులకు ఆనాటి బిఆరెస్ ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా మోసం చేసిందని ఆర్థిక ఇబ్బందులు భరించలేక తీవ్ర మనస్థాపం చెంది లక్ష్మి దేవి పల్లె తాజా మాజీ సర్పంచ్ భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకున్నాడని అన్నారు. చికిత్సకు అయ్యే మొత్తం ఖర్చు స్వయంగా బరిస్తానని వారి కుటుంబ సభ్యులకు చెప్పి దైర్యం నింపారు.వారికి ఏ సమస్య వచ్చిన తనను కుటుంబ సభ్యుడిగా బావించి చెప్పాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సర్పంచులకు చెల్లించే బిల్లుల విషయంలో ఆనాటి బిఆరెస్ పార్టీ అనుసరించిన నీచమైన విధానాల వల్లే ఈరోజు సర్పంచులు అప్పుల ఊబిలో చిక్కుకు పోయారు బిల్లులు చెల్లిస్తాం పనులు చేయండి అని ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం సర్పంచులను ఆర్థికంగా వాడుకుని వారికి బిల్లులు ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ బిఆరెస్ పార్టీ అని తీవ్రంగా విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట పలువురు గంగాధర మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## తిరుమల శ్రీవారిని

# దర్శించుకున్న హీరోయిన్ ప్రణతి

**తిరుమల** శ్రీవారి దర్శనార్థం కుటుంబ సమేతంగా తిరుమల విచ్చేసిన హీరోయిన్ ప్రణతి కి టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వీఐపీ ప్రారంభ దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. అధికారులు ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద ఆశీర్వచనం అందించగా, అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# తిరుమల అవ్వాచారి కోనలో దూకిన వ్యక్తి

**తిరుమల** తిరుమల నడకమార్గంలోని అవ్వచారి కోన వద్ద ఓ వ్యక్తి లోయలోకి దూకాడు. భక్తులు గుర్తించి విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇచ్చారు. విజిలెన్స్ అధికారులు అతడిని లోయ నుంచి బయటకు తీసి తిరుమల అశ్విని ఆసుపత్రికి తరలించారు. పేరు బోయ మాధవ రాయుడు, తండ్రి మద్దిలేటి అని చెబుతున్నారు. దోర్నపాడు గ్రామం అని చెబుతున్నారు. పోలీసుల విచారణ చేస్తున్నారు. గాయాలపాలైన వ్యక్తి కి చికిత్స అందిస్తున్నారు.

## కరకట్ట పనులను త్వరతగతిన

# పూర్తి చేయాలి

### బీఆరెస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహారావు



**ములుగు** ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో గోదావరిని అనుకుని ఉన్న కరకట్ట పనులను త్వరతగతిన పూర్తి చేయాలని బీఆరెస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఏటూరునాగారం మండల కేంద్రం మరియు రామన్నగూడెం గోదావరి కరకట్టను పార్టీ శ్రేణులతో కలిసి బీఆరెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమరి లక్ష్మీనర్సింహారావు పరిశీలించారు.ఇరవై యేళ్ళ క్రితం నిర్మించిన గోదావరి కరకట్ట వరద తాకిడికి చాలా ప్రదేశాల్లో దెబ్బతిని వ్యవసాయ భూములతో పాటు ఇళ్ళలోకి వరద నీరు చేరే ప్రమాదమున్నదని, గత బీఆరెస్ ప్రభుత్వం దెబ్బతిన్న కరకట్ట ప్రదేశాలలో రివిట్ మెంట్ చేశారన్నారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కరకట్ట పనులను త్వరతగతిన ప్రారంబించి ప్రమాదానానికి చేరువలో ఉన్న ఓడగూడెం వద్ద కరకట్ట ఎత్తు నిర్మాణం చేపట్టాలని సూచించించారు.జియో ట్యూబ్ టెక్నాలజీ తో అస్సాం రాష్ట్రంలో సక్సస్ అయింది కాని మన వద్ద ఆ టెక్నాలజీ పై ఇంజనీర్లకు అవగాహన లేదని మంత్రి సీతక్క ఈ టెక్నాలజీ పై పూర్తి అధ్యయనం చేయించి పనులు ప్రారంబించేలా చేయాలన్నారు.1975 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వెంగలరావు హయాంలో సీబీఐ డైరక్టర్ విజయరామరావు చొరవతో బండరాళ్ళతో రివిట్ మెంట్ చేసి పటిష్టం చేశారు అదే టెక్నాలజీని ఇంప్లిమెంట్ చేస్తేనే కరకట్ట దెబ్బతిన కుండా ఉంటుందన్నారు.గోదావరి కరకట్ట ఎత్తు పెంచి కాంక్రీట్ రివిట్ మెంట్ చేసి పరివాహక ప్రాంత ప్రజలకు ముప్పు కలగకుండా చర్యలు తీసుకోవాలని లేదంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని మంత్రి సీతక్కను లక్ష్మీనర్సింహారావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీ ఆరెస్ మండలాధ్యక్షులు గడదాస్ సునీల్, ఖాజా పాషా, తుమ్మ మల్లారెడ్డి, తాడురీ రఘు, గండపల్లి నర్సయ్య,దణ్ణపునేని కిరణ్, వావిలాల కిషోర్, తూరం పద్మ,ఈసం స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఫ్లైఓవర్ పై ప్రత్యేక శ్రద్ధ

తమ ప్రభుత్వ హయాంలో శరవేగంగా ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరె

**ఉప్పల్** ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి ఫ్లైఓవర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ హైవేపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఫ్లైఓవర్ పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఫ్లైఓవర్ పై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ ఘట్కారితో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని.. ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి పరితగతిన పూర్తి చేస్తామన్నారు. నగరంలో పివి ఎక్స్ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ గా పేరున్న ఉప్పల్ ఫ్లైఓవర్ అన్నారు. వచ్చే దసరా నాటికి ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు.

# మచిలీపట్నంలో ప్రారంభమైన మెగా జాబ్ మేళా

- జాబ్ మేళాకు యువత నుండి అనూహ్య స్పందన
- మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహణ
- జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలిసి జాబ్ మేళాను ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం** మచిలీపట్నంలో మెగా జాబ్ మేళా ప్రారంభమయింది. జాబ్ మేళాకు యువత నుండి అనూహ్య స్పందన లభించింది. మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహణ జరిగింది. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలిసి మంత్రి కొల్లు రవీంద్రల జాబ్ మేళాను ప్రారంభించారు. జాబ్ మేళాకు సుమారు 30 కార్పొరేట్ కంపెనీలు హాజరయ్యాయి. జాబ్ మేళాలో పాల్గొనేందుకు వేలాదిగా యువత తరలివచ్చింది. తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు బారులు తీరారు. సుమారు 1500 మంది పైగా తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. గత మూడు రోజులుగా జాబ్ మేళాలో పాల్గొనే యువతకు అధికారులు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.

# హత్యకేసులో ఆరుగురు అరెస్టు

**భూపాలపల్లి** జయశంకర్ భూపాలపల్లి జిల్లా:రేగొండ పాండవుల గుట్ట వద్ద ఈనెల 10వ తేదీన జరిగిన భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామానికి చెందిన రవి హత్య కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు మీడియా సమావేశంలో తెలిపారు.గత కొంతకాలంగా రెండో భార్య రేణుకకు అక్రమ సంబంధం ఉన్నదని అనుమానంతో శారీరకంగా,మానసికంగా రవి హింపించడం చేస్తున్నాడని పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలు జరిగినప్పటికీ రవి ప్రవర్తనలో మార్పు రాలేదు. దీంతో రెండో భార్య కుమారుడు శ్రీకర్,తన తల్లి రేణుక, కేటీపీపీ సెక్యూరిటీ గార్డ్ శ్రీ పాల్ తో కలిసి రవిని హత్య చేయాలని పథకం పన్నారని,మరో ముగ్గురు తో కలిసి రవిని హత్య చేశారని డిఎస్పి తెలిపారు.నిందితుల వద్ద నుంచి 5 వేల నగదు,ఒక కారు,ఆరు ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు డిఎస్పి సంపత్ రావు.

## వడ్డీ వ్యాపారి ఇంటిముందు

# రైతుల అందోళన

**మంచిర్యాల** మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలో వడ్డీ వ్యాపారి ఇంటి ఎదుట రైతులు చేసిన ధర్నా చర్చనీయాంశం అవుతోంది . మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పట్టణంకు చెందిన అకినపల్లి శ్రీధర్ అనే వ్యక్తి లక్షెట్టిపేట పట్టణం లోని ఒక రైస్ మిల్ లీజ్ కు తీసుకోని గత 15 సంవత్సరాలనుండి రైతుల వద్ద వడ్లు కొనుగోలు చేస్తున్నాడు. ఈ క్రమంలో రైతులకు దగ్గర ఉంటూ వారి వద్ద కొనుగోలు చేసిన ధాన్యం కు కొంతమంది రైతులకు డబ్బులు చెల్లెస్తూ మరి కొంతమంది రైతులకు చెల్లించకుండ ప్రతి సంవత్సరం ప్రామిసరి నోట్ వ్రాసి ఇస్తున్నాడు.ఇలా సుమారు 100 మంది రైతులకు 3 నుండి 4 కోట్ల రూపాయల వరకు డబ్బులు బాకీ పడ్డాడు. వీరితో పాటు స్థానిక వడ్డీ వ్యాపారుల నుండి మరో 5 కోట్ల రూపాయలు అప్పు చేసాడు.

ఈ అప్పులు బాధ నుండి తప్పించుకోవడానికి నిందితుడు శ్రీధర్ హైదరాబాద్ కు పారిపోయి ఐపీ పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాడు. స్థానిక నాయకుల ఒత్తిడితో రైతులకు తన ఆస్తి అమ్మి డబ్బు చెల్లించేలా ఒప్పందం జరిగింది.. ఇదిలా ఉంటే మల్యాల విశ్వనాధం అనే వడ్డీ వ్యాపారి, అకేనపల్లి శ్రీధర్ కు కొంత మొత్తం అప్పుగా ఇచ్చాడు.. తనకు డబ్బు ఇవ్వకుండా శ్రీధర్ రైతులకు డబ్బులు ఇవ్వడం ఇష్టంలేక సదరు వ్యాపారి విశ్వనాధం, శ్రీధర్ తన అగ్రికల్చర్ ల్యాండ్ అమ్మకుండా కోర్ట్ నుండి స్టే ఆర్డర్ తీసుకోని వచ్చాడు.ఈ విషయం తెలిసిన దండేపల్లి కి చెందిన సుమారు 50 మంది రైతులు ఈ రోజు ఉదయం విశ్వనాధం ఇంటి ఎదురుగా బైటాయించి ఆందోళన చేపట్టి నిరసన తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వడ్డీ వ్యాపారిని దండేపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి కౌన్సిలింగ్ ఇస్తున్నారు..రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సూచనలు చేస్తున్నట్టు సమాచారం

# చిలుకోడులో దొంగల హల్ చల్

**డోర్నకల్** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామంలో వరస దొంగతనాలతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం రోజు అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తుల ఇళ్లల్లో దొంగతనం జరిగినట్లుగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటన పోలీస్ ల విచారణలో ఉండగానే మరో చోరీ గ్రామస్తులను బెంబేలెత్తిస్తుంది. గ్రామంలోని మంద గోపయ్య, ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డరు దుండగులు బీరువాను పగలగొట్టి ఆరు తులల బంగారం, పది తులాల వెండి.50, వేల రూపాయల నగదు అపహరణకు గురైనట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. రెండు రోజుల వ్యవధిలో మూడు దొంగతనాలు జరగడంతో చిలుకోడు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం లో సీసీ కెమెరాలు తో పాటు పోలీసులు రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తే దొంగతనాలను అరికట్టవచ్చని గ్రామస్తులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని క్లూస్ టీమ్ తో ఆధారాలు సేకరిస్తున్నారు.

## ఇసుక క్వారీ ముందు డ్రైవర్లు బైటాయించి ధర్నా

ముత్తారం మండలం ఖమ్మంపల్లి లో తాడిచర్ల బ్లాక్ 2 ఇసుక క్వారీ వద్ద లారీ డ్రైవర్ల ధర్నా. ఇసుక క్వారీ ముందు లారీ డ్రైవర్లు బైటాయించి నిరసన.ఈసందర్భంగా డ్రైవర్లు మాట్లాడుతూ గత వారం రోజులుగా ఇసుక క్వారీ లో ఇసుక లోడింగ్ సరిగ్గా జరగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. మేము సిరియల్ లో ఉండగా కొంత మంది క్వారీ వారికి ఫోన్ చేసి లోడింగ్ డబ్బులు మాట్లాడుకొన్న వారి లారీలను క్వారీ ఇంచార్జీ వచ్చి సైడ్ నుండి తీసుకవేళ్లి లోడింగ్ చేసి పంపిస్తున్నారని ఆరోపించారు. తాము వారం రోజులుగా ఇల్లు, పిల్లలు వదిలి తిండి, మంచినీళ్లు లేక రాత్రి అడవిలో నిద్ర రాక నరకయాతన పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారులు వెంటనే స్పందించి మాకు లోడింగ్ చేయించాలి డిమాండ్ చేశారు..

# నీళ్లకోసం విద్యార్థుల ధర్నా

**సూర్యాపేట** సూర్యాపేట జిల్లా, హుజూర్ నగర్ నియోజకవర్గం పరిధిలోని మేళ్లచెరువు లో గురుకుల పాఠశాత వసతి గృహం విద్యార్థులు రోడ్డు మీద ఆకస్మిక ధర్నా చేపట్టారు. గత రెండు రోజులుగా గురుకుల పాఠశాల, కాలేజీలో నీళ్ళు రావడం లేదని ఆందోళన చేపట్టారు. దీనివల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, టీచర్లు, అధికారులు సైతం ఏమీ చేయలేక చేతులు ఎత్తేశారని ఆరోపించారు. దీంతో.. కోదాడ-మేళ్లచెరువు రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకుని రంగంలోకి దిగిన పోలీసులు విద్యార్థులకు సర్ది చెప్పి హైవేపై నుంచి వారిని పక్కకు తీసుకెళ్లారు. ట్రాఫిక్ జామ్ ను క్లియర్ చేశారు.

# పదవ తరగతి విద్యార్థిని మృతి

**సూర్యాపేట** నడిగూడెం లోని కస్తూర్బా బాలికల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని (తనుజా మహాలక్ష్మి) అనుమానాస్పద మృతిచెందడం విద్యార్థి సంఘాల అదోళనకు దారి తీసింది. ఆత్మహత్యా కాదు. హత్యేనని విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థి సనీఘాలు అంటున్నారు.

విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంటుంటే పాఠశాల సిబ్బంది లేరాఅని పేరెంట్స్ ప్రశ్నిస్తున్నారు. విద్యార్థి ఆత్మహత్యకు కారకులు ఎవరు..? ప్రేమ వ్యవహారమా..? లేక టీచర్ల ఒత్తిడా..! విద్యార్థిని రాసుకున్న డైరీలో అసలు ఏముంది..? ఎలాంటి విచారణ లేకుండా.. కుటుంబ కలహాలు అని తేల్చి చెప్పిన డీఈఓ అశోక్ కుమార్ పై కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. .

## వరుణదేవుడు కరుణించాలి.. వర్షాలు కురిపించాలి

**మంథని :** జూలై రెండవ వారం దాటిపోతున్న కూడా చినుకు జాడ లేకపోవడంతో రైతన్నలకు ఎదురుచూపులు తప్పడం లేదు. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతీ ఒక్కరూ వరుణ దేవుడు కరుణించాలని.. వర్షాలు కురిపించాలని కోరుకుంటున్నారు. మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి గ్రామంలో గ్రామ ప్రజలు, రైతులు, చిన్నారులు వానలు పడాలని ప్రార్థిస్తూ కప్పతల్లి ఆటను బుధవారం ఆడారు. ఈ సందర్భంగా గంగాపురి పంచ పాండవుల గుడి నుండి రోకలికి కట్టిన వస్త్రంతో కప్పను ఉంచి ఆటోకరు ఇటోకరు భుజాన మోసుకుంటూ డప్పుల చప్పుల్ల మధ్య వాడ వాడల ఇల్లిల్లూ తిరుగుతుండగా మహిళలు బిందెలతో నీళ్లు తెచ్చి కప్పతల్లి తడిసేలా నీళ్లు పోయడంతో పాటు కప్పతల్లిని మోస్తున్న వాళ్లకు సైతం నీళ్లు పోశారు.ఈ సందర్భంగా యువకులు వానలు కురవాలని కోరుకుంటూ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. కప్పతల్లికి నీళ్లు పోస్తే వానదేవుడు కరుణించి వర్షాలు కురిపిస్తాడని ప్రజల పురాతన నమ్మకం, కప్పతల్లి ఆటలతోనైనా వర్షాలు పడాలని, పంటలు పండాలని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.విత్తనాలు వేసి నెల రోజులు గడుస్తున్నా వర్షాల జాడ లేకపోవడంతో పలు గ్రామాల్లో కప్పతల్లి ఆటలు,బొడ్రాయి పండుగలు నిర్వహిస్తున్నారు. వరుణదేవుడు కరుణించి వర్షాలు కురవాలని రైతులు నిత్యం ఆకాశం వంక చూస్తున్నారు. ఇకనైనా వరుణదేవుడు కరుణించాలని ఆశగా ఎదురుచూస్తున్నారు.

## కొదురుపాక ప్రభుత్వ పాఠశాలలను
# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలం,కొదురుపాక గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను బుధవారం జిల్లా విద్యాధికారి వినోద్ ఆకస్మికంగా సందర్శించి పలు అంశాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలును తనిఖీ చేసి, విద్యార్థులకు వడ్డించబడుతున్న భోజన నాణ్యతపై ఆరా తీశారు. అంతేకాకుండా, పాఠశాల కిచెన్ గార్డెన్‌ను కూడా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.అలాగే, తరగతి గదులలో ఫర్నిచర్ సరిగా ఉందా లేదా అనే విషయంపై ప్రధానోపాధ్యాయులను ప్రశ్నించారు. ప్రాథమిక స్థాయి విద్యలో పాఠశాలలు అమలు చేస్తున్న ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమెరసీ (ఎఫ్.ఎల్.ఎన్) పై తగిన సూచనలు అందించారు.ఈ తనిఖీలలో మండల విద్యాధికారి ఎన్. శ్రవణ్ కుమార్ ఆయన వెంట ఉన్నారు.

## రాజన్న సేవలో... ఎమ్మెల్సీ దయాకర్...
# ప్రభుత్వ విప్ ఆది

**- వేములవాడ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం - విప్ ఆది శ్రీనివాస్**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** శ్రీరాజరాజేశ్వరస్వామి వారిని బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ లు ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు.దర్శనం అనంతరం అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి, శేష వస్త్రాలు కప్పి, స్వామివారి లడ్డూ ప్రసాదాలు అందజేశారు.ఈ



సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ %"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో వేములవాడ పట్టణం, రాజన్న ఆలయం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. గత నవంబర్‌లో సీఎం 1000 కోట్ల రూపాయలతో అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేశారు. ఆలయ అభివృద్ధికి ఇప్పటికే 150 కోట్లు కేటాయించాం. అంతేకాదు, అన్నదాన సత్రం (రూ.35 కోట్లు), రోడ్డు వెడల్పు (రూ.47 కోట్లు), మూడవ బ్రిడ్జి (రూ.6 కోట్లు), ఆలయ విస్తరణ (రూ.76 కోట్లు), మూల వాగు, గుడిచెరువులో మురికి నీరు కలియకుండా (రూ.9 కోట్లు) పలు ప్రాజెక్టులు చేపట్టాం" అని తెలిపారు."గత ప్రభుత్వం అభివృద్ధిపై మాటలు చెబితే, మేము వాటిని కార్యరూపంలో చూపిస్తున్నాం. వీడియోల్లో బ్రిడ్జిలు చూపించి ప్రజలను మోసం చేయడమే కాదు, ఒక పాత ఇటుక తీసి కొత్త ఇటుక కూడా పెట్టలేదు" అంటూ విప్ విమర్శించారు.వేములవాడలో 50 ఎకరాల్లో ఆధునిక గోశాల నిర్మాణానికి నిధులు కేటాయించామని, శృంగేరి పీఠం ఆమోదంతో భీమేశ్వర ఆలయంలో అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. భక్తులకు శీఘ్ర దర్శనం కలిగించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడతామని హామీ ఇచ్చారు.

## కరీంనగర్ ఇందిరా గార్డెన్స్‌లో
# కాంగ్రెస్ శిబిరం - కీలక నేతల సమాహారం

**- సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్**




**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్ నిర్మాణానికి సంబంధించిన సన్నాహక సమావేశం కరీంనగర్ పట్టణంలోని ఇందిరా గార్డెన్స్‌లో బుధవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ,జిల్లా కాంగ్రెస్ ఇంచార్జి అద్దంకి దయాకర్ హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కరీంనగర్ జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,మాజీ ఎమ్మెల్యేలు,ఇతర ప్రముఖ నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం,బూత్ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ పునర్ నిర్మాణంపై సుదీర్ఘంగా చర్చించారు. సమర్పిత కార్యకర్తలే పార్టీ భవిష్యత్‌కు బలమని నేతలు ఆకాంక్ష వ్యక్తం చేశారు. సభలో పాల్గొన్న నేతలు సంఘీభావాన్ని వ్యక్తం చేస్తూ, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి పునాదులు వేయాలనే సంకల్పాన్ని ప్రకటించారు.

# నీటి నిలువలకు గండం

- చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్క, పిచ్చి మొక్కలు
- మరోవైపు మట్టి పోసి కబ్జాలు
- ప్రశ్నార్థకంగా మారిన చెరువుల ఉనికి
- మేడ్చల్ మండలంలో 130 చెరువులు
- 130 చెరువుల్లో తగ్గుతున్న నీటి నిల్వలు
- మొదలైన వర్షాకాలం.... పూడికలు తీసేది ఎప్పుడు.?
- నాయకులు, అధికారుల నిర్లక్ష్యం
- స్పందించని ఇరిగేషన్ శాఖ నిఖిత
- కమీషనర్ దృష్టికి తీసుకెళ్తాం :
- ఇర్షద్, ఇరిగేషన్ ఇన్స్పెక్టర్

**మేడ్చల్ మండలానికి గుండెకాయగా ఉన్న చెరువుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. చెరువులను, కుంటలను రక్షించుకోవడంలో పాలకులు, అధికారులు విఫలమవుతున్నారు. ఒకవైపు వర్షాకాలం ముంచుకొస్తుంటే చెరువుల్లో, కుంటల్లో భారీగా పేరుకపోయిన గుర్రపు డెక్కలను, పిచ్చి మొక్కలను తొలగించే ప్రయత్నాలు జరగడం లేదు. మరోవైపు కొన్నిచోట్ల అక్రమార్కులు చెరువులు, కుంటల స్థలాలను మట్టి పోసి కబ్జాలు చేస్తున్నారు. ఈ నిర్లక్ష్యం భూగర్భ నీటి నిల్వలకు గండంగా మారుతున్నది. భూగర్భ జలాల చార్జింగ్ కూడా తగ్గే ప్రమాదమున్నది. మేడ్చల్ మండలంలో 130 చెరువులు ఉన్నాయి. ఈ చెరువుల్లో పూడికతీత పనులు లేక నీటి నిల్వ సామర్థ్యాలు తగ్గిపోతున్నాయి. చెరువుల ఆందోళనకరణ పరిస్థితులపై "నేడు" ప్రత్యేక కథనం**





**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మండలంలో 130 చెరువులు, కుంటలు మొదలగు నీటి నిల్వ కేంద్రాలు ఉన్నాయి. ఈ చెరువులు, కుంటలు పైననే ఆధారపడి దశాబ్దాల నుంచి వ్యవసాయం సాగింది. చెరువుల ద్వారా భూగర్భ జలమట్టాలు పెరగడం అదే విధంగా చెరువు నుండి నిర్మించిన కాలువల ద్వారా వ్యవసాయ భూములకు నీరు అందుతుంది. సాధారణంగా ఎండాకాలం రాగానే చెరువులు, కుంటల్లో నీరు తగ్గిపోవడం జరుగుతుంది. ఆ సమయంలో స్థానిక పాలకులు, రైతులు చెరువుల్లో పూడికలు తీసి మట్టిని వ్యవసాయ భూములకు తరలిచేవారు. తద్వారా చెరువు నీటి నిల్వ సామర్థం పెరిగేది. అదే విధంగా తీసిన మట్టి ద్వారా వ్యవసాయ భూములకు భూసారం లభించేది. మారిన పరిస్థితుల్లో వ్యవసాయ విస్తీర్ణం పెరిగింది. రైతులు చెరువులు, కుంటలు, కాలువలు కాకుండా బోర్ల ద్వారా నీటి పంపింగ్ తో సాగు చేయడం ప్రారంభమైంది. చెరువుల్లో నీరు తగ్గిపోయినప్పుడు భూమి అడుగుల నుంచి రైతులు బోర్ల ద్వారా నీటిని సాగు భూములకు మళ్లించుకునేవారు. కాగా రైతులు పోటీపడి ఎక్కువ బోర్లు వేయడం, వేసిన బోర్ల లోతును భారీగా పెంచడంతో భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టాయి.

### చెరువులు కబ్జాలకు మాయం..

మేడ్చల్ మండలంలో భూముల విలువలు పెరగడంతో అక్రమార్కుల కళ్ళు సమీపంలోని చెరువులు, కుంటలపై పడ్డాయి. నిబంధనలకు విరుద్ధంగా కొందరు చెరువు శిఖం భూముల్లో మెల్లగా మట్టి పోసి కబ్జాలు చేయడం ప్రారంభమైంది. ప్రభుత్వ రికార్డుల్లో 130 చెరువులు ఉన్నప్పటికీ సుమారు 20 శాతం చెరువులు మాయమైనట్టు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని పాక్షికంగా, కొన్ని సంపూర్ణంగా కబ్జాకు గురయ్యాయి. చెరువులు, కుంటలను గతంలో పంచాయతీ రాజ్ శాఖ వారు నిర్వహించేవారు. ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు చెరువుల వ్యవహారాన్ని నీటిపారుదల శాఖకు బదిలీ చేశారు. అంతకు ముందున్న రికార్డులను యధాతధంగా నీటి పారుదల శాఖ నమోదు చేసుకున్నది .ఈ విషయంలో క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి రికార్డుల ప్రకారం చెరువులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని వారు చూడలేదు. ఈ విషయాన్ని అధికారులు పట్టించుకోలేదు. ఫలితంగా అటు కబ్జాలకు ఇటు గుర్రపు డెక్కలు, పిచ్చి మొక్కలతో చెరువుల నీటి నిల్వల సామర్థం తగ్గిపోతుంది.

### చెరువులకు గుర్రపు డెక్కతో శాపాలు..

గుర్రపు డెక్కలు రైతులు బోర్వెల్స్ పై ఎక్కువగా ఆధారపడడం ప్రారంభం కావడంతో చెరువులు, కుంటలు నిర్లక్ష్యానికి గురికాడం ప్రారంభమయ్యాయి. చెరువుల్లో, కుంటల్లో గుర్రపు డెక్కలు, పిచ్చి మొక్కలు, గడ్డి మొక్కలు భారీగా పెరగడం జరుగుతుంది. వీటిని ఎప్పటికప్పుడు తొలగించడానికి చర్యలు సరిగా లేకపోవడంతో క్రమక్రమంగా చెరువులు, కుంటలు నిలువల సామర్థం తగ్గుముఖం పడుతుంది. దీంతోపాటు చెరువుల చుట్టూ ఉన్న భూములకు నీరు అందడానికి దోహదపడుతున్న ఊటలు మూసుకుపోతున్నాయి. దీంతో పాటు చెరువుల్లో, కుంటల్లో పేరుకపోయిన గుర్రపు డెక్కలకు చిక్కుకొని అమాయకులైన ఎందరో వ్యక్తులు జల ప్రమాదాలకు గురవుతున్నారు. చెరువు పక్కన క్రికెట్ మొదలవు ఆటలాడుకునే పిల్లలు సైతం నీటిలో పడిపోయిన బంతుల కోసం చెరువులోకి దిగి గుర్రపు డెక్కలకు బలైన సంఘటనలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో చెరువుల్లోని తామరపూల కోసం వెళ్లిన అమాయకులు నీటిలో మునిగి పోయిన ప్రమాదాలు జరిగాయి.

**స్పందించని ఇరిగేషన్ శాఖ నిఖిత..** చెరువుల్లో, కుంటల్లో భారీగా పేరుకపోయిన గుర్రపు డెక్కలను, పిచ్చి మొక్కలను తొలగించే విషయం గురించి వివరాల కోసం ఇరిగేషన్ శాఖ ఏఈ నిఖితకు పలుమార్లు స్పందించలేదు.

**కమీషనర్ దృష్టికి తీసుకెళ్తాం :** ఇర్షద్, ఇరిగేషన్ ఇన్స్పెక్టర్ చెరువుల్లో, కుంటల్లో భారీగా పేరుకపోయిన గుర్రపు డెక్కలను, పిచ్చి మొక్కలను సంబంధిత కమీషనర్ ల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తాం.

# కొలెస్ట్రాల్ తగ్గించే ఈ ఫ్రూట్స్ గురించి తెలుసుకోండి



ఆధునిక జీవనశైలిలో గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్ అంశాలు తీవ్ర సమస్యలుగా మారాయి. అయితే, సరైన ఆహారపు అలవాట్లతో ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. కొన్ని పండ్లు తమలోని ప్రత్యేక పోషకాలతో కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండెను బలోపేతం చేస్తాయి. అవేంటో తెలుసుకుందాం.

### సిట్రస్ పండ్లు (నారింజ, గ్రేప్‌ఫ్రూట్, నిమ్మ) పెక్టిన్ మరియు ఫ్లేవనాయిడ్ల శక్తి

సిట్రస్ పండ్లు విటమిన్ సి కి ప్రసిద్ధి చెందినా, వాటి కొలెస్ట్రాల్ తగ్గించే సామర్థ్యం గురించి అంతగా చర్చించబడదు. ఈ రంగుల పండ్లలో పెక్టిన్ అనే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థలో కొలెస్ట్రాల్‌ను బంధించి, శరీరం నుండి బయటకు పంపడంలో సహాయపడుతుంది, తద్వారా 'చెడు' ఎల్డీఎల్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. నారింజ మరియు గ్రేప్‌ఫ్రూట్‌లలోని ఫ్లేవనాయిడ్లు రక్త నాళాల స్థితిస్థాపకతను మెరుగుపరుస్తాయి, వాపును తగ్గిస్తాయి మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అధ్యయనాలు సిట్రస్ ఫ్లేవనాయిడ్లు ఫ్రీ రాడికల్స్‌ను తొలగించి, గ్లూకోజ్ టాలరెన్స్‌ను మెరుగుపరుస్తాయని సూచిస్తున్నాయి.

### ఆపిల్స్... ఫైబర్, పాలీఫెనాల్స్ మరియు గుండె రక్షణ

ఆపిల్స్‌లో కరిగే మరియు కరగని ఫైబర్ రెండూ ఉంటాయి, ముఖ్యంగా పెక్టిన్. ఈ పెక్టిన్ జీర్ణవ్యవస్థలో జెల్ లాంటి పదార్థాన్ని ఏర్పరుస్తుంది, ఇది కొలెస్ట్రాల్ మరియు చక్కెరను బంధించి వాటి స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఆపిల్స్‌లోని క్వెర్సెటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు మరియు పాలీఫెనాల్స్ వాపును తగ్గించి, కణాలను నష్టం నుండి రక్షిస్తాయి. ఇది గుండె జబ్బులు, అల్జీమర్స్ మరియు ఆస్తమా ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రోజూ ఒకటి లేదా రెండు ఆపిల్స్ తీసుకోవడం వల్ల రక్తపోటు, మొత్తం కొలెస్ట్రాల్ మరియు ఎల్డీఎల్ కొలెస్ట్రాల్ తగ్గి, హెచ్ డీఎల్ (మంచి) కొలెస్ట్రాల్ పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆపిల్ తొక్కలో కూడా అధిక ఫైబర్ ఉంటుంది కాబట్టి తొక్కతో సహా తినడం మంచిది.

### అవకాడోస్... ఆరోగ్యకరమైన కొవ్వులతో గుండెకు బలం

అవకాడోలు మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులకు అద్భుతమైన వనరులు. ఈ కొవ్వులు 'మంచి' హెచ్ డీఎల్ కొలెస్ట్రాల్‌ను పెంచి, 'చెడు' ఎల్డీఎల్ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. అవకాడోలు కొలెస్ట్రాల్‌ను కలిగి ఉండవు మరియు వాటిలోని ఫైబర్, ఫైటోస్టెరాల్స్ మరియు ఇతర బయోయాక్టివ్ భాగాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అధిక బరువు లేదా ఊబకాయం ఉన్నవారిలో రోజుకు ఒక అవకాడోను గుండెకు ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ఎల్డీఎల్ కొలెస్ట్రాల్ స్థాయిలు మెరుగుపడతాయని పరిశోధనలు చూపించాయి. ఇవి రక్తపోటును తగ్గించడంలో కూడా సహాయపడతాయి, ఎందుకంటే వాటిలో అరటిపండ్ల కంటే ఎక్కువ పొటాషియం ఉంటుంది.

### అరటిపండ్లు: పొటాషియం మరియు ఫైబర్‌తో ఆరోగ్యకరమైన గుండె

అరటిపండ్లలో కరిగే ఫైబర్ మరియు ప్లాంట్ స్టెరాల్స్ ఉంటాయి, ఇవి కొలెస్ట్రాల్ శోషణను నిరోధిస్తాయి. ఇవి పొటాషియంకు అద్భుతమైన మూలం, ఇది గుండె ఆరోగ్యానికి మరియు రక్తపోటు నిర్వహణకు అత్యవసరం. ఒక మధ్యస్థాయి అరటిపండు మీ రోజువారీ పొటాషియం అవసరాలలో సుమారు 10 శాతం అందిస్తుంది. అధిక పొటాషియం కలిగిన ఆహారం రక్తపోటును తగ్గించి, హైపర్‌టెన్షన్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అరటిపండ్లలో మెగ్నీషియం కూడా ఉంటుంది, ఇది గుండె ఆరోగ్యానికి ముఖ్యమైన మరొక ఖనిజం. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఇవి జీర్ణక్రియకు సహాయపడతాయి మరియు బరువును నియంత్రించడంలో తోడ్పడతాయి, తద్వారా మొత్తం గుండె ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి.

ఈ పండ్లను మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా మీరు కొలెస్ట్రాల్ స్థాయిలను సమర్థవంతంగా నియంత్రించవచ్చు మరియు మీ గుండెను బలోపేతం చేసుకోవచ్చు.

NOTE: ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ప్రజాప్రశ్న పత్రిక బాధ్యత వహించదు)

## ఆనంద్ విద్యానికేతన్ పాఠశాలలో
# శోభాయమానంగా బోనాల ఉత్సవం

- ఆనంద్ విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ : బిల్ల ఆనందం





**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలోని "ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్"లో బోనాల పండుగను బుధవారం ఉత్సాహంగా,అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం సంప్రదాయ రంగుల ముగ్గు చాటేలా అలంకరించగా, విద్యార్థులు తెలంగాణ సంప్రదాయ దుస్తుల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు పోతరాజు వేషాలతో నృత్యాలు చేయడం, బోనాలు ఎత్తుకొని గ్రామంలో ఊరేగింపు నిర్వహించడం కమనీయ దృశ్యాలుగా నిలిచి, గ్రామస్తులను ఎంతగానో అలరించాయి. అనంతరం స్థానిక పోచమ్మ గుడికి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిల్ల ఆనందం మాట్లాడుతూ, "తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల బోధన మాత్రమే కాకుండా అనుభవంలోనూ పిల్లలను భాగస్వామ్యం చేయాలన్నదే మా లక్ష్యం.సంవృద్ధిగా వర్షాలు కురిసి,ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని పోచమ్మతల్లి ని వేడుకున్నట్లు తెలిపారు.ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు సమూహంగా పాల్గొని పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు.

# మత్తు పదార్థాలకు బానిసై యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

- వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ : శ్రీనివాస్
- గంజాయి ముఠా భార్యాభర్తలు అరెస్ట్...! రిమాండ్ కు తరలింపు...!!
- 250 గ్రాముల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం
- బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ : రాజా కుమార్



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, కోరెం గ్రామ శివారులో బుధవారం ఇద్దరు గంజాయి దందాలో నిమగ్నమైన నిందితులు పోలీసులకు చిక్కారు. సుల్తానాబాద్ కు చెందిన వేముల శ్రీనివాస్- విజయలక్ష్మి అనే భార్యాభర్తలు మహారాష్ట్రలోని చంద్రాపూర్ నుంచి గంజాయి కొనుగోలు చేసి, స్థానికంగా ఉన్న గ్రానైట్ కార్మికులకు అధిక ధరలకు విక్రయించేవారిగా పోలీసులు గుర్తించారు.వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సూచన మేరకు బోయినిపల్లి ఎస్ఐ తన బృందంతో కలిసి తనిఖీలు నిర్వహించగా, అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 250 గ్రాముల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై యువత తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని హెచ్చరించారు. గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు స్పెషల్ డ్రైవ్‌లు,నార్కోటిక్ జాగిలాలతో నిరంతరం తనిఖీలు చేస్తామన్నారు. గంజాయిపై సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

# ఎమ్మెల్సీ దయాకర్‌కు ఘన సన్మానం

- మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లహరి శుభాకాంక్షలు



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దర్శనార్థం బుధవారం ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ దయాకర్‌కు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా వేములవాడ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అన్నపూర్ణ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ తోట లహరి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి,శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.దయాకర్ రాజకీయ జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు త్వరలో గ్యాస్ కనెక్షన్లు

- విద్యార్థుల సంఖ్యకనుగుణంగా డెస్క్ బెంచీలు ఏర్పాటు చేయాలి
- మారుపాకలోని ప్రభుత్వ స్కూళ్లలో ఆకస్మిక తనిఖీ
- సైన్స్, సోషల్, మ్యాథ్స్ పాఠాలు బోధన
- ఉపాధి హామీ కింద ప్రహరీ గోడ నిర్మించాలి
- లీకేజీ లేకుండా వెంటనే బాగు చేయించాలి
- జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝా



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు త్వరలో గ్యాస్ కనెక్షన్లు అందుబాటులోకి రానున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలోని అంగన్వాడి , ప్రీప్రైమరీ,ప్రైమరీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి శుభ్రం చేయించాలని పంచాయత్ సెక్రటరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు.బడి బాట కార్యక్రమం లో ఏమి చేశారని ప్రశ్నించారు.ప్రైమరీ స్కూల్లోని తరగతి గదిలో విద్యార్థుల బెంచీలు సరైన క్రమంలో ఏర్పాటు చేసి వారికి వీలైనంత సువిశాల గదిని కేటాయించాలని, రంగులు వేయించాలని సూచించారు.



### ఉపాధి హామీ కింద ప్రహరీ గోడ నిర్మించాలి

ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డెస్క్ బెంచీలు లేకపోవడం గమనించి వెంటనే ఇతర పాఠశాలల్లో అధికంగా ఉన్న వాటిని ఇక్కడికి వెంటనే తెప్పించి, ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలకు సరైన ప్రహరీ ఉపాధి హామీ కింద నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

### సైన్స్, సోషల్, మ్యాథ్స్ పాఠాలు బోధన

విద్యాలయంలోని 8,9,10 విద్యార్థులకు సైన్స్, సోషల్ మ్యాథ్స్ పాఠాలు బోధించారు.విద్యార్థులను ప్రశ్నలడిగి సమాధానాలు రాబట్టారు విద్యార్థులకు సరైన విధంగా విద్యాబోధన చేయవలసిందిగా ఉపాధ్యాయులకు ఆదేశించారు.

### లీకేజీ లేకుండా వెంటనే బాగు చేయించాలి

అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల బరువును చెక్ చేశారు. పాఠశాల పరిసరాలు మొత్తం కలియతిరిగి పరిశుభ్రంగా లేకపోవడం గమనించి వెంటనే శుభ్రం చేయించాలని పేర్కొన్నారు.అంగన్వాడి భవనం వాటర్ లీకేజీ లేకుండా వెంటనే బాగు చేయించాలని ఆదేశించారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని వంటగదిని ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు.

## పెట్రోల్ బంక్ నిర్మాణానికి
# ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝా



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ అర్బన్ మండలం పరిధిలోని మారుపాక వద్ద సర్వే నంబర్ 339 లో ఉన్న ఎకరం ప్రభుత్వ భూమిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలం హద్దులు సిద్ధం చేయాలని, మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు పెట్రోల్ బంక్ నిర్మాణ ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ పర్యటనలో వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, డీటీసీపీఓ అన్సార్,పంచాయతీ రాజ్ ,ఇరిగేషన్ అధికారులు,డిపిఓ తదితరులు పాల్గొన్నారు.

## యువత సంప్రదాయాలను
# ఆచరించడం హర్షణీయం

- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు : ఏనుగు మనోహర్ రెడ్డి
- గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలోని గౌడ సంక్షేమ సంఘం (సెటిలర్స్) ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగను బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,బైరగోని రమేష్ గౌడ్, రంగు వెంకటేష్ గౌడ్, సంఘం అధ్యక్షులు ఎల్లా గౌడ్, ప్రధాన కార్యదర్శి వెంగళ శ్రీకాంత్ గౌడ్, సభ్యులు రవి చంద్ర గౌడ్, కరుణాకర్, పులి రాజు గౌడ్, వెంకటేశ్వర్లు, అరుణాద్రి, బాలసాని తిరుపతి గౌడ్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏనుగు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ"గౌడ సంఘం ప్రతీ సంవత్సరం ప్రజల ఐక్యతకు నిలువెత్తు నిదర్శనంగా పోచమ్మ బోనాల పండుగను నిర్వహిస్తూ వస్తోంది. యువత సంప్రదాయాలను ఆచరించడం హర్షణీయం. పూజలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి అమ్మవారి ఆశీస్సులు ఉంటాయి" అని అన్నారు.పూజారులు శాస్త్రోక్తంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా,ఉత్సవ వాతావరణం నెలకొంది.

# నేతాజీ స్ఫూర్తితో విజేతలకు ప్రోత్సాహం

- ప్రాథమిక పాఠశాలలో వ్యాసరచన పోటీలు..! బహుమతులు ప్రధానం..!!
- నేతాజీ స్ఫూర్తితో విద్యార్థులకు ప్రోత్సాహం
- ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు : అతికం రాజశేఖర్ గౌడ్



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామ మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఓ ప్రత్యేక సందర్భం అందరినీ ఆకట్టుకుంది. ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో "నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య పోరాటంలో పాత్ర" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆత్మీయ సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, "విద్యార్థులు గొప్ప నాయకుల జీవితాల నుండి ప్రేరణ పొందాలి. నేతాజీ వంటి వీరయోధుల త్యాగాలను గుర్తుంచుకొని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను తీసుకోవాలి" అన్నారు.పోటీలలో మొదటి, రెండవ,మూడవ స్థానాలలో గెలిచిన విద్యార్థులకు మెమెంటోలు,నోట్‌బుక్ లు, పెన్నులు బహుమతులుగా అందించారు. అంతేగాక, ప్రతి పాల్గొన్న విద్యార్థికి కూడా ప్రోత్సాహకంగా నోట్‌బుక్, పెన్ అందజేసిన తీరు అభినందనీయమైంది.ఈ సందర్భంగా సంస్థ ప్రధాన కార్యదర్శి బోయిని వేణు యాదవ్, ఉపాధ్యక్షులు ఎడపల్లి వంశీ, నాయకులు గణేష్,అనిల్,అరవింద్,ఉపాధ్యాయులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణం విద్యార్థుల ఉత్సాహంతో కలకళలాడింది.

# ఉప్పల్ సర్కిల్లో పరిధిలో సమస్యలను తీర్చడంలో ముందుంటా: ఉప కమిషనర్ గోధుమలరాజు

- నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉప్పల్ ఉప కమిషనర్ ని కలిసిన ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు



**ఉప్పల్ ( ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి సర్కిల్ నుండి జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ కు బదిలీ పై వచ్చి ఉప్పల్ జిహెచ్ఎంసి ఉప కమిషనర్ గా గోధుమల రాజు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసిన ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు ఈ సందర్భంగా ఉప కమీషనర్ రాజు ను శాలువా తో సన్మానించినారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ తో స్థానికంగా ఉన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని రానున్న బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి గుడిల వద్ద రోడ్లు బాగా లేనిచోట ప్యాచ్ వర్క్ వేయించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఉప కమిషనర్ కు వివరించామని తెలిపారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ సమస్యలను పరిశీలించి సత్వరమే పరిష్కరిస్తానని సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా ఫిర్యాదు చేస్తే వాటి పై సత్వరమే పరిష్కారం చూపుతామని ఈ సందర్భంగా ఉప కమిషనర్ తెలిపారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, కార్యదర్శి గోసుల విజయ్ కుమార్, స్వచ్ఛంద సంస్థ నాయకులు డాన్ బిక్షపతి, ఒంపు లక్ష్మణ్, కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాస్ జాతరలో ఫుల్ మీల్స్ ఖాయమే



హిట్టు కోసం హీరోకన్నా ఎక్కువగా అభిమానులు ఎదురు చూస్తున్న రవితేజ మాస్ జాతర వచ్చే నెల ఆగస్ట్ 27 రాబోతున్న సంగతి తెలిసిందే. విడుదల తేదీలో ఈసారి ఎలాంటి మార్పు ఉండటం లేదు. నిన్నా మొన్నటి దాకా కొంచెం సమస్యగా ఉన్న శ్రీలీల డేట్లు దొరకడంతో టీమ్ బ్యాలన్స్ షూటింగ్ ని పూర్తి చేసేందుకు పరుగులు పెడుతోంది. తిరుమల కిషోర్ దర్శకత్వంలో రూపొందుతున్న అనార్కలి (ప్రచారంలో ఉన్న టైటిల్) లో బిజీగా ఉన్న మాస్ రాజా త్వరలోనే మాస్ జాతర సెట్స్ లో అడుగు పెట్టి గుమ్మడికాయ కొట్టేస్తాడు. సామజవరగమన రచయిత భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. ఇన్ సైడ్ టాక్ ప్రకారం మాస్ జాతరలో అన్నిరకాల కమర్షియల్ ఎలిమెంట్స్ సరైన మోతాదులో దట్టించుకుని తీస్తున్నారట. కామెడీ, యాక్షన్, ఎలివేషన్, వయొలెన్స్ ఏదీ మిస్ కాకుండా భాను ఇచ్చిన ట్రీట్ మెంట్ కొత్తగా ఉంటుందని అంటున్నారు. టీజర్లో పోలీస్ ఆఫీసర్ గా చూపించారు కానీ అంతకు మించిన డిఫరెంట్ షేడ్స్ తెరమీద చూసినప్పుడు షాక్ ఇస్తాయని సమాచారం. ధమాకాలో శ్రీలీలతో కలిసి డాన్స్ కిక్ ఇచ్చిన రవితేజ మరోసారి ఆ మేజిక్ రిపీట్ చేయడం ఖాయమేనని యూనిట్ సభ్యుల మాట. భీమ్స్ సిసిరోలియో సంగీతం ఈ కాంబోకి ఏ మాత్రం తీసిపోని రీతిలో వచ్చిందని, మరో బెస్ట్ ఆల్బమ్ అవుతుందని టాక్. ధమాకా, వాల్తేరు వీరయ్య తప్ప మిగిలినవన్నీ ఫెయిల్యూర్స్ చవి చూసిన రవితేజ ఈసారి టార్గెట్ తప్పకూడదనేది అభిమానుల కోరిక. నిర్మాత నాగవంశీ చెబుతున్న దాని ప్రకారం చూస్తుంటే నమ్మకం కలిగించేలానే ఉంది. రావణాసుర, టైగర్ నాగేశ్వరరావు, ఈగల్, మిస్టర్ బచ్చన్ ఇలా వరస వైఫల్యాల్లో ఉన్న రవితేజ కొత్త డైరెక్టర్ కు ఛాన్స్ ఇవ్వడం వెనుక కారణం మాస్ జాతరలో ఫన్ ఎలిమెంట్సే. విక్రమార్కుడు, కృష్ణ, క్రాక్, కిక్ క్యారెక్టరైజేషన్లను కలిపితే ఎలా ఉంటుందో మాస్ జాతరలో హీరో పాత్ర అంతకు మించే ఉంటుందని ఇన్ సైడ్ న్యూస్. అదే నిజమైతే మటుకు రవితేజ ఫ్యాన్స్ కు ఆగస్ట్ 27 ఫుల్ మీల్స్ దొరకడం ఖాయం.

# తారక్ ఇంట్రోకి స్క్రీన్లు చిరిగిపోతాయి





జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కలయికలో రూపొందుతున్న క్రేజీ మల్టీస్టారర్ వార్ 2 విడుదల ఇంకో ఇరవై తొమ్మిది రోజుల్లో ముంచుకొస్తోంది. టీజర్ తప్ప ఇప్పటిదాకా ప్రమోషన్స్ పరంగా యష్ రాజ్ ఫిలిమ్స్ దూకుడు చూపించనప్పటికీ ఆగస్ట్ మొదటి వారం నుంచి అవి నెక్స్ట్ లెవెల్ లో ఉంటాయని ముంబై రిపోర్ట్. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్న తారక్ త్వరలోనే బ్రేక్ తీసుకుని వార్ 2 పబ్లిసిటీలో భాగం కాబోతున్నాడు. ముంబై నుంచి హైదరాబాద్ దాకా ప్లాన్ చేయబోయే ఈవెంట్స్, ట్రైలర్ లాంచ్ తో ఒక్కసారిగా అంచనాలు ఎక్కడికో వెళ్ళిపోతాయని టీమ్ ఊరిస్తోంది. తెలుగు రాష్ట్రాల హక్కులు కొన్న నిర్మాత నాగవంశీ చెబుతున్న మాటలు అభిమానులకు ఓ రేంజ్ లో గూస్ బంప్స్ ఇచ్చేలా ఉన్నాయి. జూనియర్ ఎన్టీఆర్ ఇంట్రోకి తెరలు చిరిగిపోతాయని, అంత గొప్పగా వచ్చిందని, ఇప్పుడే చెప్పడం భావ్యం కాదు కానీ ఒక బిగ్ ఎక్స్ పీరియన్స్ పొందబోతున్నారని మా ప్రతినిధికిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. అంతే కాదు ఇద్దరు ఫైనెస్ట్ స్టార్స్ తెరమీద కొట్టుకుంటూ ఉంటే చూసేందుకు రెండు కళ్ళు చాలవని, రైట్స్ కొనేందుకు ఇంతకన్నా యాంటిసిపేటేషన్ ఇంకేం కావాలని చెప్పడం చూస్తే వార్ 2 యాక్షన్ సీక్వెన్సులు ఓ రేంజ్ లో ఉంటాయని అర్ధమవుతోంది. కింగ్డమ్ ప్రమోషన్స్ లో భాగంగా మాట్లాడుతున్న నాగవంశీ పనిలో పని వార్ 2 కబుర్లు కూడా పంచుకుంటున్నారు. రజనీకాంత్ కూలితో తీవ్రమైన పోటీ నెలకొన్న నేపథ్యంలో ఓపెనింగ్స్ పంచుకోవాల్సి వస్తుందనే దాని మీద తారక్ ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్నారు. తెలుగు రాష్ట్రాల సంగతి పక్కనపెడితే కూలి ప్రభావం తమిళనాడు, కేరళలో తీవ్రంగా ఉంటుంది.

# 40 ఏళ్ళ కెరీర్లో నాగార్జున మొదటిసారి



కూలీలో నాగార్జున మెయిన్ విలన్ అనేది అందరికీ అర్థమైపోయింది. ప్రమోషన్ ఇంటర్వ్యూల ముందు వరకు ఏదో రోలెక్స్ తరహా క్యారెక్టర్ అనుకున్నారు కానీ తాజా సంగతులు వింటే మాత్రం ఇది అంతకు పదింతలు ఉంటుందనే క్లారిటీ వచ్చేసింది. తన 40 ఏళ్ళ కెరీర్ లో ఎప్పుడూ వాడని పదాలు, డైలాగులు ఈ సినిమాలో చెప్పానని, నా కుటుంబ సభ్యులు ఎలా రియాక్ట్ అవుతారో చూడాలని ఉందని నాగ్ చెప్పారని దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఒక ఇంటర్వ్యూలో గుర్తు చేసుకోవడం ఫ్యాన్స్ మధ్య హాట్ టాపిక్ గా మారింది. అంటే బూతులు ఉండకపోవచ్చు కానీ దందాలు, హత్యలకు సంబంధించిన లాంగ్వేజ్ స్ట్రాంగ్ గా ఉన్నట్టు ఉంది.ఇదంతా లోకేష్ కనగరాజే చెప్పుకొచ్చాడు. అయితే ఈ కాంబో ఆషామాషీగా జరగలేదు. రజనీకాంత్ ని ఒకే సిట్టింగ్ లో అది కూడా ఫస్ట్ హాఫ్ మాత్రమే చెప్పి ఒప్పించిన లోకేష్ నాగార్జునకు మాత్రం ఏడెనిమిది నేరేషన్లు ఇస్తే తప్ప పనవ్వలేదు. అంత డెప్త్ ఏముందో తెలియాలంటే వేచి చూడాల్సిందే. నాగార్జున నెగటివ్ షేడ్స్ చేయడం ఇది మొదటిసారి కాదు. రామ్ గోపాల్ వర్మ అంతంలో ట్రై చేశారు కానీ జనాలకు కనెక్ట్ కాలేదు. కిల్లర్ లో డబ్బుల కోసం హత్యలు చేసే వాడిగా నటించినా అది సాఫ్ట్ టోన్ లో ఉంటుంది. మళ్ళీ ఇలా చూపించే సాహసం ఎవరూ చేయలేదు. ఫైనల్ గా లోకేష్ కనగరాజ్ దొరికాడు. కుబేరతో ఇటీవలే హిట్ అందుకున్న నాగార్జునకు కూలి కంప్లీట్ డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ కానుంది. విలన్ గా తనను ఎలా రిసీవ్ చేసుకుంటారో చూడాలని వెయిట్ చేస్తున్నారు. ఆగస్ట్ 14 విడుదల కాబోతున్న కూలి కనక హిట్ అయితే మరిన్ని ఇలాంటి క్యారెక్టర్లు నాగార్జునను పలకరించే ఛాన్స్ ఉంది.



# విశాల్ సినిమా మొదలుపెట్టాడు

తెలుగువాడైన తమిళ హీరో విశాల్.. తన కొత్త చిత్రాన్ని మొదలుపెట్టాడు. మామూలుగా అయితే ఇది మనకు వార్తే కాదు. కానీ ఈ విషయాన్ని ప్రత్యేకంగా చెప్పుకోవాల్సి వస్తోందంటే.. కొన్ని నెలల కిందటి పరిణామాలే కారణం. విశాల్ ఎన్నడూ లేని విధంగా తన కెరీర్లో చాలా రోజుల పాటు షూటింగ్‌లకు దూరంగా ఉన్నాడు. కొత్త సినిమాను అనౌన్స్ చేయలేదు. తన చివరి చిత్రం 'మదగజరాజా' సంక్రాంతికి విడుదలై హిట్ అయింది. అది దశాబ్దం కిందటి సినిమా. రకరకాల కారణాలతో మరుగున పడిపోయిన ఆ సినిమాను.. ఉన్నట్లుండి రిలీజ్ చేశారు. అనూహ్యంగా దానికి మంచి స్పందన వచ్చింది. ఐతే ఆ సినిమా ప్రమోషన్ల టైంలో విశాల్ అప్పీయరెన్స్ అందరికీ పెద్ద షాకిచ్చింది. ముఖం రూపు మారిపోయి, చేతులు వణుకుతూ తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న స్థితిలో కనిపించాడు విశాల్. అతడికి ఏమైందా అని అందరూ కంగారు పడ్డారు. కొన్ని రోజుల తర్వాత అతడిలో మార్పు వచ్చింది. కానీ మరి కొన్ని నెలల తర్వాత ఒక కార్యక్రమంలో స్పృహ తప్పి కింద పడిపోయి మళ్లీ అభిమానులను టెన్షన్ పెట్టాడు. దీంతో విశాల్ బాగానే ఉన్నాడా అనే సందేహాలు కలిగాయి. కొత్త సినిమా అనౌన్స్ చేయకపోవడంతో ఈ అనుమానాలు ఇంకా బలపడ్డాయి. ఐతే ఇటీవలే హీరోయిన్ ధనుష్కను పెళ్లాడబోతున్నట్లు శుభవార్త చెప్పిన విశాల్.. ఇప్పుడు తన కొత్త చిత్రాన్ని మొదలుపెట్టాడు. ఈ సినిమా ప్రారంభోత్సవం సందర్భంగా విశాల్ నార్మల్‌గా, ఒకప్పట్లా ఫిట్‌గా కనిపించడం అభిమానులను సంతోషపెట్టింది. తన కొత్త సినిమాను లెజెండరీ ప్రొడ్యూసర్ ఆర్.బి.చౌదరి ప్రొడ్యూస్ చేస్తుండడం విశేషం. సూపర్ గుడ్ ఫిలిమ్స్‌లో ఇది 99వ చిత్రం. రవి అరసు అనే దర్శకుడు రూపొందిస్తున్న ఈ చిత్రంలో.. విశాల్ సరసన దుషారా విజయ్ కథానాయికగా నటిస్తోంది. విశాల్ మార్కు యాక్షన్ ఎంటర్టైనరేనట ఈ చిత్రం. వచ్చే ఏడాది వేసవిలో ఈ సినిమాను రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు.

## తొలిసారిగా పాట రాసిన రామ్



ఉస్తాద్ రామ్ పోతినేని యూనిక్ ఎంటర్‌టైనర్ ఆంధ్ర కింగ్ తాలూకాతో అలరించబోతున్నారు. ఇందులో రామ్ సినిమా అంటే పిచ్చి ఇ ష్టం వున్న కుర్రాడిగా కనిపించబోతున్నారు. మహే ష్ బాబు.పి దర్శకత్వంలో, ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం హైదరాబాద్‌లో చివరి షూటింగ్ షెడ్యూల్‌లో ఉంది. టాలెంటెడ్ మ్యూజిక్ డ్యూయో వివేక్–, మెర్విన్ ఆంధ్రా కింగ్ తాలూకా కోసం అదిరిపోయే ఆల్బ మ్ కంపోజ్ చేశారు. ఈ ఆల్బమ్ నుంచి ఫస్ట్ సిం గిల్ జూలై 18న రిలీజ్ కానుంది. ఈ మెలోడియస్ ట్రాక్‌ని రాక్‌స్టార్ అనిరుధ్ రావిచందర్ పాడడం విశేషం. అనిరుధ్ పాడిన చాలా పాటలు చార్ట్‌బస్ట ర్స్ హిట్ కావడంతో ఈ పాటపై అంచనాలు భా రీగా ఉన్నాయి. ఇంకొక స్పెషల్ సర్‌ప్రైజ్ ఏంటం టే.. ఈ పాటకి లిరిక్స్ రామ్ పోతినేని రాశారు. లి రిసిస్ట్‌గా ఇది అతని తొలి సాంగ్. మంచి ఎమోషనల్ లిరిక్స్, అనిరుధ్ వాయిస్, బ్యూటీఫుల్ లొకేష న్స్.. అన్నీ కలసి ఈ పాట అందరినీ అద్భుతంగా అలరించబోతోంది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర, రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, విటివి గణేష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# అవన్నీ సర్‌ప్రైజ్ చేస్తాయి



రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి హీరోగా పరిచయం అవుతూ రూపొందిన చిత్రం 'జూనియర్'. రాధా కృష్ణ దర్శకుడు. శ్రీలీల హీరోయిన్‌గా నటించగా, జెనీలియా కీలక పాత్ర పోషించారు. వారాహి చలన చిత్రం బ్యానర్‌పై రజని కొర్రపాటి నిర్మించిన ఈ చిత్రం ఈనెల 18న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మంగళవారం నటి జెనీలియా మీడియాతో ముచ్చటించారు. 13 ఏళ్ల తర్వాత సౌత్ సినిమా చేసినందుకు చాలా ఆనందంగా ఉంది. నా భర్త రితేష్ ఈ కథ గురించి చాలా పాజిటివ్‌గా చెప్పారు. అలాగే దర్శకుడు కథని, నా పాత్రను చెప్పిన విధానం నాకు ఎంతగానో నచ్చాయి. ఇందులో నా పాత్ర చాలా స్పెషల్. ఇప్పటి వరకు ఇలాంటి క్యారెక్టర్ చేయలేదు. అందుకే తప్పకుండా ఈ సినిమా చేయాలని డిసైడ్ అయ్యాను. ఇందులో ఓ మంచి బాస్ క్యారెక్టర్ నాది. సినిమా ముందుకెళ్తున్న కొద్దీ నా క్యారెక్టర్‌లో చాలా మార్పులు వస్తాయి. అవన్నీ కూడా చాలా కొత్తగా సర్‌ప్రైజ్ చేసేలా ట్రీట్ చేశారు దర్శకుడు. నేను ఇప్పటివరకు చాలామంది కొత్త నటీనటులతో పనిచేశాను. అయితే కిరీటి మాత్రం చాలా కాన్ఫిడెంట్ యాక్టర్. అద్భుతమైన డాన్సర్, పెర్ఫార్మెన్స్. శ్రీలీల కూడా అమేజింగ్ డాన్సర్. చాలా ఎనర్జిటిక్‌గా ఉంటుంది. సినిమాటోగ్రాఫర్ సెంథిల్‌తో 'సై' సినిమా చేశా. చాలా రోజుల తర్వాత ఆయనతో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా అనిపించింది. దేవిశ్రీప్రసాద్ అద్భుతమైన కంపోజర్. ప్రతి సినిమాకి ఒక అద్భుతమైన ఎనర్జీ తీసుకొస్తారు. ఇందులో 'వైరల్ వయ్యారి' పాట సూపర్ హిట్ అయింది. ఈ సినిమాని నిర్మాత సాయి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. నా కోస్టార్స్ రామ్ చరణ్, ఎన్టీఆర్, బన్నీ.. సూపర్ స్టార్స్‌గా ఎదగటం చాలా హ్యాపీగా అనిపిస్తుంది. రితేష్‌తో 'మజిలీ' రీమేక్ చేశాం. అది అద్భుతమైన విజయాన్ని ఇచ్చింది. మంచి లవ్ స్టోరీ కుదిరితే సినిమా చేస్తాం.

# ఎన్టీఆర్, ఎంజిఆర్ ప్రేరణతో పవన్ పాత్ర



పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు' జూలై 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయి లో ఉన్నాయి. తాజాగా ఈ చిత్రం గురించి దర్శకుడు జ్యోతి కృష్ణ ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. హరి హర వీరమల్లు చిత్రంలో పవన్ కళ్యాణ్ పాత్రను రూపొందించడానికి దిగ్గజ నటులు ఎన్టీఆర్, ఎంజీఆర్‌ల నుండి ప్రేరణ పొం దానని జ్యోతి కృష్ణ వెల్లడించారు. ఎన్టీఆర్, ఎంజీఆర్ వంటి దిగ్గజ వ్యక్తుల మాదిరిగానే పవన్ కళ్యా ణ్‌లో ఉన్న అద్భుతమైన లక్షణాలను గమనించిన తర్వాతే ఆయన పాత్రను రాయడానికి ప్రేరణ పొందానని జ్యోతి కృష్ణ పేర్కొన్నారు. ధర్మపరుడి గా, బలవంతుడిగా మరియు ప్రజల మనిషిగా పవన్ కళ్యాణ్ కి ఉన్న ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకొ ని 'హరి హర వీరమల్లు'లో ఆయన పాత్రను చా లా జాగ్రత్తగా రూపొందించినట్లు దర్శకుడు జ్యో తి కృష్ణ తెలిపారు. "ముఖ్యమంత్రి అయిన త ర్వాత కూడా ఎంజీఆర్ సందేశాత్మక మరియు నిజాయితీతో కూడిన సినిమాలు చేస్తూ నట జీవితాన్ని కొనసాగించారు. ఈ అంశం నాకు స్ఫూర్తినిచ్చింది. అందుకే 'హరి హర వీరమల్లు'లో 'మాట వినాలి' అనే శక్తివంతమైన మరియు ఆలోచింపజేసే పాటను స్వరపరిచాము. ఈ పాట యొక్క సారాంశం పవన్ భావజాలాన్ని ప్రతిబింబిస్తూ జీవితంలో సానుకూలత మరియు ధర్మాన్ని స్వీకరించడాన్ని తెలియజేస్తుంది. ఈ పాట ప్రేక్షకులను బాగా ప్రభావితం చేసింది" అని జ్యోతి కృష్ణ అన్నారు. "అదేవిధంగా, నటుడిగా ఎన్టీఆర్ యొక్క గొప్ప ప్రదర్శనలు పౌరాణిక మరియు జానపద చిత్రాల నుండి వచ్చాయి.

## ఘనంగా గంగమ్మ తల్లి బోనాల జాతర వేడుకలు



**మంథని( ప్రశ్న న్యూస్)** గంగమ్మ తల్లి బోనాల జాతర వేడుకలను గంగపుత్ర బెస్తలు బుధవారం అంగరంగ వైభవంగా ఘనంగా జరుగుపుకున్నారు. ప్రత్యేకంగా ఆలంకరించిన పల్లకిలో శ్రీ గంగామాత విగ్రహాన్ని ఉంచి కొబ్బరి కాయ కొట్టి గంగమ్మ తల్లి బోనాల వేడుకను ప్రారంభించారు. గంగాపుత్ర బెస్తలు తమ సంప్రదాయ వృత్తి అయిన చేపలు పట్టే పెద్ద వలన అందంగా ఆలంకరించి ప్రదర్శిస్తుండగా, మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకొని ర్యాలీగా గోదావరి వరకు తరలి వెళ్లారు. ర్యాలీలో భాగంగా ప్రధాన రస్తాలో డీజే సౌండ్స్??తో పాటు సంప్రదాయల నృత్యాలు చేయడంతో పాటు చేపలు పట్టే విధానాలను ప్రదర్శించారు. అదే విధంగా డప్పు కళాకారులతో సైతం ప్రత్యేక నృత్యాలు చేశారు. గంగపుత్ర బెస్తలు నిర్వహించిన బోనాల వేడుకలను పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆనంతరం గోదావరి తీరం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గద్దెపై గంగమ్మ తల్లి, గౌరమ్మ, మత్స్?యగిరింద్ర, చేప, తాబేలు ప్రతిమలను పెట్టి వివిధ రకాల పూలు, పసుపు, కుంకుమలతో ప్రత్యేకంగా పూజించారు. ఆనంతరం గంగ, గౌరమ్మలతో పాటు మత్స్?యగిరింద, చేప, తాబేలు ప్రతిమలను గోదావరిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి సమర్పించిన బోనాలను గంగాపుత్రులు ప్రసాదంగా స్వీకరించడంతో పాటు సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో గంగాపుత్ర సంఘం నాయకులు అంకరి కుమార్, గంధం వెంకటస్వామి, అంకరి ప్రకాశ్, అంబటి సతీష్, అంబటి శ్రీనివాస్, గట్టయ్య, సొల్ల స్వామి, అటికేటి నరేష్, అంకరి శివమురలీ, అటికేటి కోటేష్, మోసం నర్సయ్య, జీదుల రాజేందర్, మోసం శంకర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తు

# పాఠశాలల విద్యతోనే సాధ్యం

- కొల్చారం మండలం దేశ్య తండా ప్రాథమిక పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండల పరిధిలోని బుధవారం నాడు దేశ్య తండాను ప్రాథమిక పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి పాఠశాలకు రాని విద్యార్థుల గురించి ఉపాధ్యాయులను అడిగి ఆరా తీశారు. వరుసగా రెండు మూడు రోజులుగా పాఠశాలలకు రాని విద్యార్థుల ఇల్లు ఇల్లు తిరిగి.పాఠశాలకు విద్యార్థులను ఎందుకు పంపడం లేదని విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గరకు వెళ్ళి వివరాలుఅడిగితెలుసుకున్నరూ.పాఠశాలకుఒక్కరోజు దుమ్మా కొట్టకుండా ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలకు రావాలని సూచించారు. ప్రతిరోజు పాఠశాలకు పంపించే బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు.పాఠశాల ప్రారంభమై నెల రోజులు గడిచిందన్నారు.ఏ ఒక్కరోజు కూడా విద్యార్థులు ఆబ్సెంట్ లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. అనుభవజ్ఞులైన టీచర్లు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారన్నారు.వ్యవసాయ పనులని ,పండుగలని ఏ ఇతర పనుల కారణంగా పిల్లలను తీసుకువెళ్లద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.. విద్యార్థుల బంగారు భవిష్యత్తు స్కూల్ పైనే ఆధారపడి ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

- అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కలెక్టరేట్ ప్రజావాణి హాలు నందు గతంలో ఇచ్చిన ప్రకటన ఆధారంగాదివ్యాంగులకు ఉపకరణాలకు దరఖాస్తు చేసుకున్న వారి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రక్రియ జిల్లా సంక్షేమ శాఖ, డి ఆర్ డి ఓ, రవాణా, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్య అతిథిగా పాల్గొని వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పరికరాల ఎంపిక కొరకు దరఖాస్తు చేసుకున్న 122 మంది ఉన్నారని చెప్పారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించడం జరిగిందన్నారు . త్వరలో అర్హులైన దివ్యాం 9 వివిధ పరికరాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, రవాణా శాఖ అధికారి విజయలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్వో అనిలా, డిపిఎం యాదయ్య సంబంధిత దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్పల్లి నూతన విడిసి కమిటీ



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ16. జూలై.2025.నూతన చైర్మన్ గా కొమిరి గంగాధర్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ధర్పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గా తనను ఎన్నుకున్నందుకు అన్ని కులాల పెద్ద మనుషులకు తన సహకరించిన వారందరికీ ధన్యవాదములు తెలిపారు. అలాగే ధర్పల్లి గ్రామ అభివృద్ధికి తన వంతు విడిసి నుండి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొమిరి గంగాధర్ ఉపాధ్యక్షులు కాచ్చకాయల బాలు, ప్రధాన కార్యదర్శి దేవతి మహేష్, కోశాధికారి గడ్డం మహేష్, సహాయ కార్యదర్శులు, కావేటి కిషన్, దువ్వ భూమేష్, నల్లయొల్ల గంగారం, బాన్సువాడ గంగాధర్, యాకూబ్ షేక్, సంబెటి గంగాధర్, కార్యవర్గ సభ్యులు, వెంకట్ రాజ్ తాడిచెట్ల, పడాల శ్రీనివాస్,పాలెపు గణేష్, ఎజ్జ బలరాం, పాల్ది గంగదాస్, గారేపల్లి నర్సా గౌడ్, జన్నీ బాబయ్య, బొక్కల గంగాధర్ పాల్గొన్నారు.

## రైతులకి క్షేత్ర ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించిన కె.వి.కె సైంటిస్ట్ రవికుమార్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** రంగంపేట గ్రామంలో రైతు కృష్ణ పొలంలో పిఎస్బి పాస్ఫరస్ సాల్వలైజ్డ్ బ్యాక్టీరియా ఉపయోగించే విధానం దాని లాభాలపైన కెవికె సైంటిస్ట్ రవికుమార్ ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్ గౌడ్ మరియు రైతుల సమక్షంలో రైతులకి క్షేత్ర ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించడం జరిగింది రైతులు అధికంగా ఉపయోగిస్తున్న భస్వరపు ఎరువుల వలన నేలలో బాస్వారపు నిలువలు అధిక మోతాదులో ఉన్నట్టు గమనించడం జరిగిందనీ ఈ విధంగా నెలలో భాస్వరపు నిలువలు పెరిగినప్పుడు మొక్కకు కావలసిన సూక్ష్మ పోషకాలు అనగా జింకు బోరాన్ మెగ్నీషియం వంటి సూక్ష్మ పోషకాలు మొక్కకు అందకుండా మొక్క ఎదుగుదల లోపించడం జరుగుతుంది అలాగే నేల పైపోర గట్టిగా ఏర్పడటం జరుగుతది కావున రైతులు ఈ పిఎస్బి పాస్వరస్ సాల్వైజేడ్ బ్యాక్టీరియా ఒక లీటరు 180 రూపాయలకు మనకు మార్కెట్లో దొరుకుతుంది కృషి విజ్ఞాన కేంద్రం తునికి లో కూడా అందుబాటులో ఉందని రైతులు తప్పకుండా ఈ పి ఎస్ బి ని ఉపయోగించి నేలలో మొక్కకు అందని రూపంలో స్థిరంగా ఉన్న భాస్కరాన్ని మొక్కలకు అందే విధంగా చేయవచ్చని అలాగే బాస్వరం ఎరువు పై పెట్టే ఖర్చును తర్వాత పంటకి భాస్కర్ తగ్గించడం వల్ల ఖర్చు తగ్గించుకోవచ్చని భాస్వరం విలువలు తగ్గడం వల్ల నే లా గుల్లబడటం జరుగుతుంది నీరు భాగా నేల అడుగు పోరోల్లోకి ఇన్కడం జరుగుతుంది అని అలాగే సూక్ష్మ పోషకాలు కూడా మొక్కకు కావలసినంత అందడం జరుగుతుంది కావున రైతులందరూ ఈ పి ఎస్ బి వినియోగించాలని అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు .

## బస్తీల్లో మౌళిక సమస్యలు

# గల్లిపర్యటనలో బిజెపి నేతలు



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో నేతలకు కీలకంగా మారిన అంజయ్య నగర్.ఈ ప్రాంతంలో ప్రజల ముప్పై వేల మంది నివసిస్తున్నారు.పేద మధ్యతరగతి కుటుంబంలో ఉన్న వారి సంఖ్య గణనీయంగా ఉంది.రెక్కాడితే గాని డొక్కాడని బక్కచిక్కిన బతుకులతో జీవితాన్ని సాగిస్తున్నారు.మరి ముఖ్యంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో హమాలీలుగా సేవలందిస్తున్న వారు స్థానికంగా ఎక్కువగా ఉండడం విశేషం.మరో విషయం ఏమిటంటే ఉత్తర తెలంగాణ నుంచి వలస వచ్చిన వారు అంజయ్య నగర్ లో స్థిరపడినారు.ఇదిలా ఉంటే ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో ఉన్న అంజయ్య నగర్లో బస్తీ దవాఖానను సందర్శించిన భాజపా సీనియర్ నేత ఏనుగుల తిరుపతి,డివిజన్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్,మక్కల నర్సింగ్ రావు తదితరులు.అలాగే అంజయ్య నగర్ లో ఉన్న స్ట్రీట్ లైట్స్ డ్రైనేజీ సమస్య లను గుర్తించి సంబందించ అధికారులకు సమాచారం ఇచ్చి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు.ముఖ్యంగా బస్తీ దవాఖాన కాలనీలో ఉన్న అమ్మవారి దేవాలయంలో ఉన్నందున బస్తీ దవాఖానను తరలించాలని బస్తీ వాసులు కోరడంతో,ఈ మధ్య బిజెపి నేతలు ప్రభుత్వ స్థలం ఏమైనా ఉందా అనే కోణంలో పరిశీలించారు.కానీ సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్య అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా బస్తీ దవాఖానాను అందుబాటులో ఉండేటట్లు,ప్రజల సమస్యల్ని త్వరలోనే పరిష్కరించే దిశగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకువేళ్తమన్నారుభారసా నేత ఏనుగుల తిరుపతి.అలాగే ఆయన రాబోయే రోజుల్లో ప్రజలకు మంచిరోజులు రాబోతున్నాయని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి,డివిజన్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్ రాజముత్తుల,అమర్,సాయి, నర్సింగ్ రావు,మక్కల అశోక్ , సాంబ రావు తదితరులు పాల్గొన్నారు.

## మధుకర్ నాయక్తో హరి చందన కలెక్టర్ భేటీ



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) రాబోయేది వర్షాకాలం సిజనల్ వ్యాధులు ప్రబలడానికి కారణం పారిశుధ్యం. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ప్రజారోగ్యం, పారిశుధ్యం నిర్వహణా పై అటు జిహెచ్ఎంసి ఇటు కంటోన్మెంట్ బోర్డు యంత్రాంగం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ చేస్తుంది.సికింద్రాబాద్ కంటోన్మెంట్ కేంద్ర రక్షణ శాఖ పరిధిలో ఉన్నప్పటికీ కూడా సివరేజ్ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అర్బన్ హెల్త్ సెంటర్లు మరింత బలోపేతం చేయాలన్నారు.అదిగాక ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి మేలు జరిగేవిధంగా కృషి చేయాలని, తెలంగాణ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని నిన్న బుధవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఇవో మధుకర్ నాయక్ తో భేటీ అయ్యారు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన. అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డాక్టర్ వేంకట్, స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ తదితర అధికారులు కంటోన్మెంట్ ని సందర్శించారు.బోర్డు కార్యనిర్వహణాధికారి హాని. కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నివసిస్తున్న ప్రజల వివరాలు తో పాటు కాలనీ,బస్తీ వివరాలు అధికారులు అడిగి తెలుసుకున్నారు.అలాగే బోర్డు పరిధిలో ఉన్న అతి పెద్ద జనరల్ ఆసుపత్రి అయిన బోల్లారం హాస్పిటల్,డిస్పెన్సరీ లా వివరాలు కూడా తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నూతన భవనాలు.అలాగే ప్రస్తుతం సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోని రసూల్ పూర,బాలంరాయ్, బోయిన్ పల్లి,పికెట్, తిరుమల గిరి, బొల్లారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి.వీటిలో పికేట్, తిరుమల గిరి, బోయిన్ పల్లి, బొల్లారంలోని నూతన అర్బన్ హెల్త్ సెంటర్లు నిర్మించాలని అధికారులు చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోసం 1:43 కోట్ల రూపాయలను మంజూరు చేసింది.అయితే ఈ భవనాల నిర్మాణం కోసం జిహెచ్ఎంసి అధికారులకు అప్పగించారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో మాత్రం నూతన భవనం నిర్మాణం కోసం బోర్డు అధికారులకు అప్పగించాలనే అంశం పరిశీలనలో ఉన్నట్లు, ఈ అంశంపై ఉన్నతాధికారులు చర్చించారు.అదే విధంగా ప్రస్తుతం నందమూరి నగర్, సంజీవయ్య నగర్, చంద్రబాబు నాయుడు నగర్,లోతుకుంట ప్రాంతంలో బస్తీ దవాఖానల్లో వైద్య సేవలందిస్తారు.అలాగే గాంధీ నగర్లో నూతన బస్తీ దవాఖానా ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నట్లు,మరి కొన్ని కొత్తగా బాపూజీ నగర్,అన్నానగర్, మధ్ ఫోర్డ్ ప్రాంతంలో బస్తీ దవాఖానలు ఏర్పాటు చేయాలని సమావేశంలో చర్చించారు.మరో విషయం ప్రాధాన్యంగా చర్చించినది సిజనల్ వ్యాధులు,విష జ్వరాలు సొకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.డెంగు, మలేరియా వ్యాధులు సిటిలోని ఇతర ప్రాంతాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ కు కూడా వ్యాపించకుండా అప్రమత్తంగా ఉండాలని,సిజరల్ వ్యాధులు ద్వారా అంటు రోగాలు సోకకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు.ఈ సమావేశంలో ఎస్ పి హెచ్ ఓ సాయిబాబా, కంటోన్మెంట్ శానిటరీ సూపరింటెండెంట్ ఆకుల మహేందర్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఆశు తోష్ చౌహాన్, అసిస్టెంట్ ఇంజనీర్ జిష్ను తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ శవరాజకీయాలు మానుకోవాలి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) మొన్నటి దినము జరిగినటువంటి శ్రీనివాసులు రాయుడు మరణాన్ని వైసిపి నాయకులు సామాజిక మాధ్యమాలలో శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ని ఆపాదించడం సమంజసం కాదని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గేడిపూడి విజయ్ కుమార్ పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేయడం జరిగింది, అందులో భాగంగా శ్రీకాళహస్తి పట్టణ డీఎస్పీ కి వినతిపత్రం ఇస్తూ శాసన సభ్యులు సుధీర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి వ్యక్తుల సామాజిక మాధ్యమాల అకౌంటులను మరియు వారి వ్యక్తిగత వివరాలను డి.ఎస్.పి కి ఇస్తూ రాతపూర్వకంగా వారి పైన కఠినమైనటువంటి చర్యలు తీసుకోవాలని దీని వెనకాల ఉన్నటువంటి వైసీపీ దుష్టశక్తులను నిలువరించాలని శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎప్పుడు లేని విధంగా కనివిని ఎరుగని రీతిలో శాసనసభ్యులు అత్యధిక మెజారిటీతో గెలుపొందిన నేపథ్యంలో జరుగుతున్నటువంటి అభివృద్ధిని తనకు ఉన్నటువంటి ప్రజాదరణన్ని ఓర్వలేక వైసీపీ దుష్టశక్తులు సుధీర్ రెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచి తద్వారా తన ఖ్యాతిని తగ్గించాలనే నేపముతో ప్రయత్నం చేయడం చాలా బాధాకరమని విజయ్ కుమార్ తెలియజేయడం జరిగింది,అటువంటి వారిపై చట్టపరమైన న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఇలాంటివి మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా సమాజంలో ఒక ఆందోళనకరమైనటువంటి వాతావరణం సృష్టించినటువంటి సామాజిక మాధ్యమాల సైకోలను కఠినంగా శిక్షించాలని కోరడమైనది, రాబోవు రోజులలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే తగిన రీతిలో సమాధానం చెప్తారని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది, పై ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్,తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, గాదిపాకుల గోపి,వజ్రం కిషోర్, పోలూరు శ్రీనివాసులురెడ్డి, ఆర్ముగం, కె.వి ప్రతాప్,గోపి యాదవ్, వంకాయల సిద్దులయ్య, కోరా రాకేష్, దొరబాబు, భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వల్లి దేవసేన సమేత

# శ్రీ చెంగల్వరాయ స్వామి ధ్వజారోహణం



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం, శ్రీకాళహస్తి దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం లో వెలసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ చెంగల్వరాయ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్, అభిషేక గురుకుల్ సురేష్ గురుకుల్ దేవస్థానం, వేదపండితులు, వి వి ఎస్ ప్రసాద్ శర్మ పురోహితులు వార్ల ఆధ్వర్యంలో ధ్వజారోహణం కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకట్ స్వామి, ఆలయ అధికారులు,సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## వెండి అంబారి వాహనం పై ఊరేగింపు



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం, శ్రీకాళహస్తి దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయంలో వెలసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ చెంగల్వరాయ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతున్నది, అందులో భాగంగా మొదటి రోజు ఉదయం శ్రీ వల్లి దేవసేన సమేత చెంగల్వారాయ స్వామి వారిని వెండి అంబారి వాహనంపై గ్రామోత్సవాన్ని పురవీధులలో కనుల పండుగగా నిర్వహించమైనది.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకట్ స్వామి, వేదపండితులు ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పిఆర్టియుసి సంఘం రాజకీయంతో నడుస్తుంది



**మంథని( ప్రశ్న న్యూస్)** రాజకీయాలకు తావు లేకుండా నడవవలసిన పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం రాజకీయంతో నడుస్తుందని పి ఆర్ టి యు బాధిత నాయకులు కర్ర సురేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలో బీసీ ఎస్సీ ఎస్టీ కమిషన్, మానవ హక్కుల కమిషన్, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలను కలిసి పిఆర్టియు నాయకుల అహంకారం గురించి వివరిస్తామని, బాధితులకు న్యాయం జరిగేలా చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బహుజన కార్యకర్తలను ఏకం చేసి కార్యాలన్నీ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు

## బోయినిపల్లి మండలంలో జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీలు



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత బుధవారం బోయినిపల్లి మండలంలోని కోరెం, తడగొండ గ్రామాల్లోని ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులు పూర్తిగా పరిశీలించి, అవసరమైన మార్గదర్శకాలను అందించారు.సబ్‌సెంటర్లలో ఇమ్యునైజేషన్ డ్యూ లిస్టులు, యూ-విన్ యాప్‌లో వ్యాక్సినేషన్ వివరాలను సమయానికి నవీకరించాలని సూచించారు. అలాగే వ్యాక్సిన్ అనంతరం పిల్లలను కనీసం 30 నిమిషాలు గమనించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు స్కూళ్లు, హాస్టళ్లను తరచూ సందర్శించి ఆరోగ్య సూచనలు ఇవ్వాలన్నారు.బిపి, షుగర్, క్యాన్సర్ వంటి నాన్ కమ్యూనికబుల్ వ్యాధులపై నూతన నమోదు,ఫాలో అప్‌లను నిత్యం నిర్వహించాలని, టిబి,లెప్రసీ వంటి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించి మందులు అందించాలని ఆమె ఆదేశించారు.ఈ తనిఖీలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. సంపత్, టిబి-లెప్రసీ ప్రోగ్రాం అధికారి డా. అనిత, ఎన్సీడీ అధికారి డా. రామకృష్ణ,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ కమిటీలు రద్దు చేయండి: టీజేఎస్ఎస్

## - నిబంధనలు కఠిన తరం చేయండి జర్నలిజాన్ని కాపాడండి

- 10 పాసై, జర్నలిజం చేసిన వాళ్ల అందరికీ పరీక్షలు పెట్టి అక్రిడేషన్ జారీ చేయండి
- టోల్గేట్ ల వద్ద రిపోర్టర్లకు ఉచిత ప్రయాణం కల్పించండి
- అనారోగ్యానికి గురైన రిపోర్టర్ల ఆసుపత్రి బిల్లులో సగం అకాడమీ భరించాలి
- మరణించిన జర్నలిస్టు కుటుంబానికి 5 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి
- అక్రిడేషన్ జారీలో 20 శాతం మంది రిపోర్టర్లకే న్యాయం జరుగుతుంది
- 80 శాతం అక్రిడేషన్ కార్డులు అనర్హులకు ఇచ్చి పక్కదారి పడుతున్నాయి
- అక్రిడేషన్ కార్డులు అమ్ముతున్న యజమాన్యాలపై చర్యలు తీసుకోండి



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత అక్రిడేషన్ కార్డులు రాకపోవడంపై తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. అదే కాకుండా గత ప్రభుత్వంలో అక్రిడేషన్ కార్డు జారీలో అనేక అవకతవకలు జరిగాయని ప్రస్తుతం మీ ఆధ్వర్యంలో అలాంటి ఆవకాతవాకాలకు అవకాశం ఇవ్వకుండా పారదర్శకంగా సమాచార శాఖ నియమ నిబంధనల ప్రకారము అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం తరపున ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని కోరారు. గత ప్రభుత్వంలో అక్రిడేషన్ కమిటీలు అంటూ పెట్టి అక్రిడేషన్ కార్డులను ఆయా కమిటీల సభ్యులకు ఇచ్చుకొని నిజమైన జర్నలిస్టులకు ఇవ్వకుండా తప్పుదోవ పట్టించి అర్హత లేని వాళ్లకు అక్రిడేషన్ కార్డులు జారీ చేసినారు ఇదే కాకుండా జర్నలిజం విద్య చదివిన వాళ్లకు కూడా అక్రిడేషన్ కార్డులు ఇవ్వకుండా తమ యూనియన్ లో ఉన్న వారికే ఇప్పించుకున్నారు ఇది తెలంగాణలో అనేక జిల్లాలలో జరిగిన పరిస్థితి. నిజమైన జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో అన్యాయం జరిగింది. ఇదే కాకుండా కొన్ని పత్రిక యజమాన్యాలు అంగట్లో సరుకు లాగా అక్రిడేషన్ కార్డులను 20వేల నుండి 50 వేల వరకు అమ్ముకున్నారని కొన్ని పత్రిక యజమాన్యాలు అక్రిడేషన్ కార్డులు ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని ఇప్పటికీ ఇప్పించలేదన్నారు. ఇలా అక్రిడేషన్ కార్డుల కోసం అవినీతి బాగా జరుగుతుంది అందుకోసమే డిపిఆర్ఓల సమక్షంలో పదవ తరగతి పాసైన రిపోర్టర్ నుండి జర్నలిజం డిగ్రీ చదివిన రిపోర్టర్ల వరకు రాత పరీక్షలు నిర్వహించి పాసైన వాళ్లకు మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని దానితో నిజమైన జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని అంగట్లో ఇష్టరాజ్యంగా అక్రిడేషన్ల జారీ జరగదని సూచించారు. అక్రిడేషన్ కార్డులు అమ్ముకోవడం వల్ల నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు లభించక చాలా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొబ్బరి బొండాలు అమ్మే వ్యక్తులకు, వాహనాలు రిపేర్ చేసే వ్యక్తులకు చివరికి సర్పంచులకు కూడా గత ప్రభుత్వంలో అక్రిడేషన్ కార్డులు జారీ చేశారు అంటే పరిస్థితి ఎంత అధ్వాన్న స్థితికి దిగజారిపోయిందో ఇదంతా అక్రిడేషన్ కమిటీ సభ్యుల కనుసైగల్లోనే జరిగింది. కాబట్టి అక్రిడేషన్ కమిటీలను రద్దుచేసి కేవలం డిపిఆర్ఓ ల ఆధ్వర్యంలోనే అక్రిడేషన్ కార్డులు జారీ చేస్తే అర్హులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అక్రిడేషన్ కలిగిన రిపోర్టర్లకు టోల్ గేట్ల వద్ద పాసులు మంజూరు చేయాలని వార్తల కోసం రాష్ట్రవ్యాప్తంగా సంచరించే జర్నలిస్టులు చాలామంది ఉన్నారు వాళ్లకు ఈ ఇలాంటి వెలుసుబాటు కలిగించాలని కోరారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ జర్నలిస్టుల సంక్షేమం కోసం 100 కోట్లు విడుదల చేశారని చెప్పుకున్నారు కానీ కేవలం 42 కోట్లు జారీ చేసి మిగిలిన నిధులు ఇవ్వకుండా జర్నలిస్టులకు అన్యాయం చేశారని పేర్కొన్నారు. అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ పత్రికలలో విధులు నిర్వహించే ప్రతి జర్నలిస్టు అనారోగ్యాలకు గురై ఆస్పత్రులలో లక్షలు ఖర్చు చేస్తున్న జర్నలిస్టులకు ప్రెస్ అకాడమీ తరపున ఆసుపత్రి బిల్లులలో సగం డబ్బులు ప్రెస్ అకాడమీ భరించాలని కోరారు. జర్నలిస్టులు మరణిస్తే వాళ్ళ కుటుంబానికి ప్రెస్ అకాడమీ తరపున 5 లక్షల రూపాయలు అందించాలని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం కోరుతుంది. జర్నలిస్టుల పిల్లలకు డిగ్రీ వరకు ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలలో ఉచిత విద్య అందించే విధంగా జీవో ఇచ్చే విధంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ, అధికార ప్రతినిధి బాపట్ల కృష్ణమోహన్, వైస్ ప్రెసిడెంట్ ఆకుల కిరణ్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ సంతోష్ రాజ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయెల్ పై నిప్పులు చెరిగిన ఇరాన్ సుప్రీం

## - ఇజ్రాయెల్ ను అమెరికా పెంపుడు కుక్క అని అభివర్ణన



**టెహ్రాన్ (ప్రశ్న న్యూస్)** ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా ఖమేనీ మరోసారి ఇజ్రాయెల్ పై నిప్పులు చెరిగారు. అమెరికా చెప్పుచేతల్లో నడిచే దేశం ఇజ్రాయెల్ అని విమర్శించారు. ఇజ్రాయెల్ ను క్యాన్సర్ కణితితో పోల్చిన ఖమేనీ అమెరికా నేరాల్లో ఇజ్రాయెల్ భాగస్వామి అని ఆరోపించారు. ఆయన అంతకంటే తీవ్ర వ్యాఖ్యలు కూడా చేశారు. ఇజ్రాయెల్ ను 'అమెరికా పెంపుడు కుక్క' అని అభివర్ణించారు. కనీసం ఆ దేశానికి సొంత అస్తిత్వం కూడా లేదని దెప్పిపొడిచారు. పాలస్తీనియన్లకు వ్యతిరేకంగా దాడులు కొనసాగిస్తే దానికి మరిన్ని పెద్ద దెబ్బలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్ ను అమెరికానే ప్రోత్సహిస్తోందని, ఇజ్రాయెల్ చర్యలకు అమెరికా పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఖమేనీ అన్నారు. ఇక, ఇజ్రాయెల్ తో తాము గొప్పగా పోరాడామని చెప్పుకొచ్చారు. ఇజ్రాయెల్ ఎప్పుడు దాడి చేసినా తిప్పికొట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల గోల్‌మాల్

## - నలుగురిని అరెస్టు చేసిన పోలీసులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల గోల్‌మాల్ వ్యవహారంలో హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్ పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు. మెట్టుగూడకు చెందిన జోగుల రమేశ్, వనస్థలిపురానికి చెందిన వెంకటేశ్, ఖమ్మంకు చెందిన వంశీ, పెద్దపల్లికి చెందిన ఓంకార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత ఎవరూ సంప్రదించని 19 చెక్కులకు సంబంధించిన సొమ్మును వీరు తీసుకున్నారు. ఫోర్జరీ పత్రాలతో వాటిని వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకున్నారు. జోగుల రమేశ్ గతంలో ఓ మంత్రి కార్యాలయంలో పనిచేసినట్లు సమాచారం. వీరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, ఈ వ్యవహారంపై మరింత సమాచారం రాబడుతున్నారు.

# అర్జున్ గౌడ్‌కే జూబ్లీ హిల్స్ టికెట్.?

## - ఏఐసీసీ పరిశీలనలో మొదటి పేరు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాజకీయాలలో అప్పుడప్పుడూ ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటాయి. ఎన్నికల సమయంలో అనుకోని అభ్యర్థులు అనూహ్యంగా తెరమీదకు వస్తారు. టిక్కెట్లు అందుకుంటారు. పైకి జరిగే ప్రచారం ఒకటుంటుంది. పార్టీల మదిలో మరొక అభ్యర్థి వుంటారు. అవి చివరి క్షణం వరకు వెల్లడికాక ఆశ్చర్యానికి గురి చేస్తాయి. కాంగ్రెస్ పార్టీలో ఇలాంటివి ఎక్కువగా జరుగుతుంటాయి. త్వరలో జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక జరగనుంది. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల మరణించారు. ఆ స్థానానికి ఉప ఎన్నిక జరగాల్సిన అవసరం వుంది. ఈ ఉప ఎన్నిక అన్ని రాజకీయ పార్టీలకు ప్రతిష్ఠా త్మకమే. జూబ్లీ హిల్స్ నియోజకవర్గం బిఆర్ఎస్ సిట్టింగ్ స్థానం. ఆ స్థానాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలన్న ఆలోచనతో బిఆర్ఎస్ వుంది. పైగా సానుభూతి కలిసి వస్తుందన్న నమ్మకం బిఆర్ఎస్‌లో వుంది. అందువల్ల అధికార కాంగ్రెస్ పార్టీ బలమైన అభ్యర్థిని రంగంలోకి దింపాలని గత కొంత కాలంగా కసరత్తు చేస్తోంది. అభ్యర్థుల ఎంపికపై అనేక వడపోతలు పోస్తోంది. జూబ్లీ హిల్స్ నియోజకవర్గం చాలా విచిత్రమైనది. ఈ నియోజకవర్గంలో ఏపి నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన వాళ్లు వుంటారు. సినీ రంగానికి చెందిన నటులు, సినిమాలలో వివిధ రంగాలకు చెందిన నిపుణులు, కార్మికులు కూడా పెద్ద ఎత్తున వుంటారు. తెలంగాణ నుంచి కూడా వచ్చిన వాళ్ల సంఖ్య అధికంగానే వుంటుంది. కొన్ని శతాబ్దాలుగా వున్న స్థానిక జనాభా కూడా వుంటుంది. ముఖ్యంగా ముస్లిం ఓటర్లు కూడా గణనీయంగా వుంటారు. సహజంగా ముస్లింలు కాంగ్రెస్ కు అనుకూలంగా వుంటారనేది నిర్వివాదాంశమే. ఏ రకంగా చూసినా ఈ స్థానం ఉప ఎన్నికలో కాంగ్రెస్ వశమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా సిఎం. రేవంత్ రెడ్డి కూడా ఈ నియోజకవర్గం గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అందువల్ల స్థానికుడైన, కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్న అర్జున్ గౌడ్ వైపు పార్టీ మొగ్గు చూపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అనేక వడబోతల తర్వాత అర్జున్ గౌడ్ పేరును ఖరారు చేస్తున్నట్లు గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. అంతేకాకుండా అర్జున్ గౌడ్‌కు పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆశీస్సులున్నట్లు చెప్పుకుంటున్నారు. మరో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కూడా అర్జున్ గౌడ్ అత్యంత సన్నిహిదుని తెలుస్తోంది. తెలంగాణలో బిసి ఉద్యమం బలంగా సాగుతోంది. ఈ తరుణంలో ఒక బలమైన బిసి నాయకుడిని రంగంలోకి దింపితే బాగుంటుందన్న ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ బిసిలకు న్యాయం చేస్తుందన్న సంకేతాలు పంపేందుకు తరుణంగా భావిస్తున్నారు. జూబ్లీ హిల్స్ గెలుపు కాంగ్రెస్ కు ప్రతిష్టాత్మకమే. హైదరాబాదులో గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా సాధించలేదనే అసంతృప్తి వుంది. అనుకోకుండా కంటోన్మెంటు ఉప ఎన్నిక రూపంలో ఒక సీటు కాంగ్రెస్ ఖాతాలో చేరింది. ఇప్పుడు జూబ్లీ హిల్స్ వంతు వచ్చింది. ఈ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ దక్కించుకోవడమే జాక్ పాట్ లాంటిది.



జూబ్లీ హిల్స్ నుంచి కాంగ్రెస్ తరుపున గెలిచే ఎమ్మెల్యేకు మంత్రి పదవి కూడా గ్యారెంటీ. అందువల్ల ఈ ఎన్నిక విషయంలో కాంగ్రెస్ పార్టీ అత్యంత శ్రద్ధను తీసుకుంటోంది. కాంగ్రెస్ లో ఆశావహులు చాలా మంది వున్నారు. ఒక రకంగా చెప్పాలంటే లిస్ట్ చాంతాడంత వుంది. అనూహ్యంగా అర్జున్ గౌడ్ పేరు అధిష్టానం మదిలో కూడా వుంది. ఇప్పుడే పేరు బైటకు రాకుండా అర్జున్ గౌడ్ ను తనపని తాను చేసుకుంటూ వెళ్లిపొమ్మని అధిష్టానం చెప్పినట్లు తెలుస్తోంది.

# లోపల ఏం జరిగింది ? అబద్దాలు ఆడుతున్నవ్ !

## సీఎం రేవంత్ ని నిలదీసిన హరీశ్ రావు

హైదరాబాద్ : ముఖ్యమంత్రుల సమావేశంలో జరిగింది ఒకటి... సీఎం రేవంత్ రెడ్డి బయటకు చెప్పేది మరొకటి అని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదని మీడియా మిత్రులకు అబద్దాలు చెప్పావ్. నిజానికి భేటీలో మొదటి అంశమే బనకచర్ల ప్రాజెక్టు. రేవంత్, ఉత్తమ్ మీడియా సమావేశం కంటే ముందే.... ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు బనకచర్ల ప్రాజెక్టుపై కమిటీ వేశామని ప్రకటించారని హరీశ్ రావు అన్నారు. కేటీఆర్ సవాల్ చేస్తే క్లబ్బులకు, పబ్బులకు రానని అన్నావ్... ఇప్పుడు ఢిల్లీలో హోటల్ కి ఎలా వెళ్లారని ఆయన ప్రశ్నించారు. లోపల జరిగింది దాచి, జనానికి అబద్దాలు చెప్పినందుకు తెలంగాణకు రేవంత్ భేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేసారు. బాబుకు శిష్యుడు కాబట్టే రేవంత్ రెడ్డి అలా చెబుతున్నాడని, మరి ఉత్తమ్ కుమార్ బుద్ధి ఏమైందని ప్రశ్నించారు. తెలంగాణాలో కాంగ్రెస్ పాలన నడవట్లేదు. టీడీపీ–బీజేపీ రిమోట్ పాలన నడుస్తోందని హరీశ్ రావు ఫైర్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు అభ్యంతరం చెప్పినా, బనకచర్లపై కమిటీకి ఒప్పుకుంటూ రేవంత్ ఎలా సంతకం చేస్తారని ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదన్నారు హరీశ్ రావు. సమావేశానికి వెళ్ళేదే లేదని చెప్పి, రాత్రికి రాత్రి పరుగు పరుగున ఢిల్లీకి ఎవరి ఆజ్ఞలతో వెళ్లారని మండిపడ్డారు.

# అక్రమ నిర్మాణాలే జిహెచ్ఎంసి అధికారుల ఆదాయ వనరులా.?

- అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసిన పట్టించుకోని సికింద్రాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారులు
- దినపత్రికల్లో ఎన్ని కథనాలు వచ్చిన డోంట్ కేర్
- అధికారులకు కాసులు పెట్టు, అక్రమ నిర్మాణాలు కట్టు
- ప్రజా పాలనలో టౌన్ ప్లానింగ్ అధికారులకు అవినీతికాసుల కనకవర్షం
- నోటీసులు ఇవ్వరు అంత సెటిల్మెంట్ల రూపంలోనే

**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో ఉన్న డివిజన్లో అధికార ప్రతిపక్ష పార్టీల కార్పొరేటర్ల కనుసైగల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానిక ప్రజలు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు నామమాత్రంగా నోటీసులతో కాలయాపన చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణదారులతో రాజకీయ నాయకుల అండదండలతో అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతూ అందిన కాడికి కాసులను రప్ప రప్ప తమ జేబుల్లో వేసుకుంటున్నారని అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన జోనల్ కమిషనర్, ఉప కమిషనర్ కు ఫిర్యాదు చేసిన చైన్ మాన్ ల మాటలు వింటూ అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోరా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలలో ఉన్నత అధికారులకు కూడా భారీగా వాటాలు అందడం వల్లనే జిహెచ్ఎంసి నియమ నిబంధనలను ఉల్లంఘించిన సిబ్బంది అధికారులపై చర్యలు తీసుకోవడం లేదంటూ స్థానికులు మండిపడుతున్నారు.ప్రజా పాలన లో టౌన్ ప్లానింగ్ అధికారులకు చైన్ మాన్ లకు ఆడిందే ఆట పాడిందే పాటగా అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతున్నారని కాసులు కనపడితే అక్రమ నిర్మాణాలు టౌన్ ప్లానింగ్ అధికారులకు కండ్లకు కనపడుటలేవా.? అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దినపత్రికల్లో అక్రమ నిర్మాణాల పై కథనాలను ప్రచురించిన అధికారుల్లో మాత్రం ఏమాత్రం చలనం లేదని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత టౌన్ ప్లానింగ్ అధికారుల్లో మార్పు తీసుకొస్తానని చెప్పిన అధికారులలో మాత్రం మార్పు అసలు రావటం లేదని, భారీగా అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తూ కోట్లు సంపాదిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ పై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వా అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాల పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. చిలకలగూడలోనే నాగులూరి పార్కు పక్కన పక్కింటి నెంబర్ 11%-4-%322/20/6 ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా నిర్మాణం జరుగుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ జీతాలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని మరిన్ని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం మారిన ప్రభుత్వ అధికారుల్లో మాత్రం మార్పు రాలేదని, ముఖ్యమంత్రి పదేపదే అధికారులకు అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇస్తున్న వాటిపై చర్య తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. హైకోర్టు అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు చేపట్టాలని చెప్పిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని అక్రమ నిర్మాణదారులకు టౌన్ ప్లానింగ్ అధికారులే సలహాలు సూచనలు ఇస్తున్నారని మీకు అండగా మేము ఉంటామని ఎవరు ఎన్ని ఫిర్యాదులు చేసిన, ఏమి చెప్పినా డోంట్ కేర్ అని అక్రమ నిర్మాణాల పై అక్రమ ఆదాయమే మాకు ముఖ్యమని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అధికారుల జేబుల్లో కోట్లలో కాసులు నింపుకుంటున్న అధికారులపై ఏసిబి, విజిలెన్స్ అధికారులు, సిసిపి, జిహెచ్ఎంసి కమిషనర్ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




ప్రజాప్రశ్న
అక్రమ అపార్ట్మెంట్ పై చర్యలు ఉండవా.?

### కమిషనర్ కర్ణన్ జారీ చేసిన సర్క్యులర్ చెత్తబుట్ట దాఖలేనా.?

గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ గా కర్ణన్ బాధ్యతలు స్వీకరించాక కఠిన నిర్ణయాలు తీసుకుంటూ అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించకూడదని అక్రమ నిర్మాణాలను సీజ్ చేయాలని సర్క్యులర్ జారీచేసిన సర్కిల్ పరిధిలో ఏసీపీలో జోన్ పరిధిలో జోనల్ సిపిలు అసలు లెక్కచేయడం లేదని సర్క్యులర్ ఎక్కడ అమలు చేయడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై అధికారులు ఎవరి మాట వినవద్దని చర్యలు తీసుకోవాలని అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై శాఖా పరమైన చర్య తీసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎక్కడ పాటించడం లేదని ఇకనైనా గ్రేటర్ హైదరాబాద్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాల పై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588